



# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | శుక్రవారం 23-05-2025 | సంపుటి - 24 | సంచిక -21 | రూ : 4 | పేజీలు: 8




# రాష్ట్రంలో రైల్వే అభివృద్ధికి ఎన్ని నిధులైనా ఇస్తాం

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. యాదగిరిగుట్ట ఎంఎంటీఎస్ ప్రాజెక్టు భారాస ప్రభుత్వ తీరు కారణంగా ఐదారేళ్లు ఆలస్యమైందని, త్వరలోనే వీటి పనులు చేపడతామని చెప్పారు. అవసరమైన భూమిని రాష్ట్ర ప్రభుత్వం సేకరించి ఇవ్వాలన్నారు. అమృత్ భారత్ పథకం కింద రాష్ట్రంలో పునరభివృద్ధి చేసిన బేగంపేట (హైదరాబాద్), కరీంనగర్, వరంగల్ రైల్వేస్టేషన్లను ప్రధాని మోదీ గురువారం రాజస్థాన్‌లోని బీకనేర్ నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ మూడు సహా దేశవ్యాప్తంగా 103 అమృత్ భారత్ రైల్వే స్టేషన్లను జాతికి అంకితం చేశారు. దీన్ని పురస్కరించుకుని బేగంపేట రైల్వేస్టేషన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. 'అభివృద్ధి పనులను తక్కువ చేసి చూపుతూ 'ఎక్స్'లో విమర్శలు చేసే మాజీ మంత్రి కేటీఆర్ నిజాలను గ్రహించాలి. ఎంఎంటీఎస్ రెండో దశ ఏడెనిమిదేళ్ల ఆలస్యానికి భారాస పాలకులే కారణం. అవసరమైతే కాజీపేటలో రూ.580 కోట్లతో కోచ్‌ల ఉత్పత్తి తయారీ ప్రాజెక్టుకు ప్రధాని మోదీ చేసిన భూమిపూజ, తెలంగాణలో కేంద్రం చేస్తున్న రైల్వే అభివృద్ధి వివరాలతో ఆయనకు లేఖ పంపుతా. రాష్ట్రవ్యాప్తంగా నూతన రైల్వే ప్రాజెక్టులు, ఇప్పటికే ఉన్నవాటిని విస్తరించేందుకు రూ.80 వేల కోట్ల వ్యయంతో ప్రణాళిక రూపొందిస్తున్నాం. ప్రధాని మంజూరు చేసిన కొమురవెల్లి స్టేషన్ నిర్మాణం పూర్తి చేసి.. దసరాకు మల్లన్న భక్తులకు స్టేషన్‌ను అంకితం చేస్తాం' అని కిషన్‌రెడ్డి తెలిపారు. రైల్వే అభివృద్ధిని గత భారాస ప్రభుత్వం పట్టించుకోలేదని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తన ప్రసంగంలో విమర్శించారు. యాదగిరిగుట్ట ఎంఎంటీఎస్ రైల్వేలైన్‌కు త్వరలోనే భూసేకరణ చేస్తామని, దీనిపై సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడతానని చెప్పారు. బేగంపేట స్టేషన్ పునరభివృద్ధిని చూసి నమ్మలేకపోతున్నానని, ఎయిర్‌పోర్టును తలపించేలా ఉందని ప్రశంసించారు.

*** అంతర్జాతీయ ప్రమాణాలతో అమృత్ భారత్ రైల్వేస్టేషన్లు**
**- శ్రీనివాసవర్మ**

ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని రైల్వేస్టేషన్లను 'అమృత్ భారత్ స్టేషన్ పథకం'కింద అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దేందుకు ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారని కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కుశాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ పేర్కొన్నారు. వరంగల్ రైల్వేస్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. దక్షిణ మధ్య రైల్వేకు జంక్షన్ పాయింట్‌గా ఉన్న కాజీపేట స్టేషన్‌ను రైల్వే డివిజన్‌గా ప్రకటించాలని కోరారు. మెట్రో రెండో దశ నిర్మాణ పనులకు సంబంధించి రూ.24,500 కోట్ల ప్రతిపాదనను కేంద్రం ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీలు అనిల్‌కుమార్ యాదవ్, డీకే అరుణ, ఈటల రాజేందర్, కడియం కావ్య, శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాశ్, ఎమ్మెల్యేలు బీర్ల అయిలయ్య, కేఆర్ నాగరాజు, నాయిని రాజేందర్‌రెడ్డి, యశస్వినిరెడ్డి, ఎమ్మెల్సీలు కొమరయ్య, అంజిరెడ్డి, బస్వరాజు సారయ్య, ద.మ.రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్, తదితరులు పాల్గొన్నారు.

## ఐదు లక్షల మందికి రాజీవ్ యువవికాసం

(మొదటిపేజీ తరువాయి)

రుణసాయం అందిస్తామని పేర్కొన్నారు. గురువారం హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్‌ఎల్‌బీసీ) సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. "చదువుకున్న నిరుద్యోగ యువత మేధస్సును వ్యాపార.. ఉత్పత్తి రంగాల్లో వినియోగించి.. జీడీపీ వృద్ధికి ఊతమిలా రాజీవ్ యువ వికాస పథకం చేపట్టాం. గతంలో యువతకు స్వయంఉపాధి రుణాలకు 70 శాతం రుణం, 30 శాతం సబ్సిడీ ఉండేది. ఇప్పుడది రివర్స్ (30 శాతం రుణం, 70 శాతం సబ్సిడీ) అయింది. రూ.8 లక్షల కోట్ల వార్షిక రుణ ప్రణాళికలో రాజీవ్ యువ వికాసం పథకం వాటా 0.2 శాతం మాత్రమే. గిరిజనుల అభ్యున్నతి కోసం రూ.12,600 కోట్లతో ఇందిరా సౌరగిరి జలవికాసం ప్రారంభించాం. ఆయిల్‌పామ్ సాగుకు బ్యాంకులు ఉదారంగా రుణాలివ్వాలి. రాష్ట్రంలో మానవ వనరుల అభివృద్ధికి స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి శాసనసభ నియోజకవర్గంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నాం" అని భట్టి తెలిపారు.

**వ్యవసాయ రంగానికి రూ.1,62,946 కోట్ల రుణసాయం**

రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి 202526 ఆర్థిక సంవత్సరంలో రూ.1,62,946 కోట్ల మేరకు రుణసాయం అందించాలనే లక్ష్యాన్ని నిర్దేశించినట్లు ఎస్‌ఎల్‌బీసీ తెలిపింది. 202425 లక్ష్యం కంటే ఇది 7.16 శాతం ఎక్కువని వెల్లడించింది. పంట రుణాల కింద నిరుటికంటే 3.4 శాతం ఎక్కువగా రూ.93,884 కోట్లు, దీర్ఘకాలిక రుణాల కింద రూ.45,659 కోట్లు (గతేడాదికంటే 38.96 శాతం ఎక్కువ), వ్యవసాయ మౌలిక సదుపాయాలకు రూ.7251 కోట్లు (నిరుటికంటే 19.96 శాతం ఎక్కువ) రుణసాయం అందిస్తామని తెలిపింది. గురువారం హైదరాబాద్‌లో 45వ త్రైమాసిక నివేదికను విడుదల చేసింది.

* తెలంగాణ 202425లో బ్యాంకుల మొత్తం డిపాజిట్లు రూ.60,477 కోట్లు పెరిగి, మొత్తం డిపాజిట్లు రూ.8,40,430 కోట్లకు చేరుకున్నాయి. అన్ని బ్యాంకుల్లో అప్పులు రూ.10,81,361 కోట్లుగా నమోదయ్యాయి.
* 202425లో బ్యాంకులు రూ.73,105 కోట్ల స్వల్పకాలిక ఉత్పత్తి రుణాలను పంపిణీ చేసి, వార్షిక లక్ష్యాల్లో 80.52% సాధించాయి.
* వ్యవసాయ అనుబంధ, వ్యవసాయ మౌలిక సదుపాయాలు, వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలకు పెట్టుబడి రుణంగా రూ.64,241 కోట్లను పంపిణీ(104.87%) చేశాయి.
* 202425లో ప్రాధాన్యరంగం కింద బ్యాంకులు రూ.580 కోట్ల విద్యారుణాలు, రూ.3,433 కోట్ల గృహరుణాలు ఇచ్చాయి. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు రూ.1,21,343 కోట్లు పంపిణీ (93.60%)చేశాయి.
* ప్రధాన మంత్రి ముద్ర యోజన కింద రూ.13,472 కోట్లు మంజూరు చేసి 97.37% లక్ష్యాన్ని సాధించాయి" అని ఎస్‌ఎల్‌బీసీ నివేదిక వెల్లడించింది.

## ఎన్‌కౌంటర్ మృతుల్లో ఐదుగురు తెలుగువారు

చర్ల : ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపుర్ జిల్లా సరిహద్దు అబూజ్‌మడ్ అడవుల్లో బుధవారం జరిగిన ఎదురుకాల్పుల్లో మృతి చెందిన మావోయిస్టు పార్టీ చీఫ్ నంబాల కేశవరావు ఎలియాస్ బస్వరాజ్ సహా 27 మంది మావోయిస్టుల మృతదేహాలను గురువారం జిల్లా కేంద్రానికి తరలించారు. జోరున కురుస్తున్న వర్షం.. తీవ్ర ఇబ్బందుల నడుమ సైనిక హెలికాప్టర్లో జిల్లా కేంద్రానికి తీసుకువచ్చి.. పోస్టుమార్టం నిర్వహించారు. వారి గుర్తింపు పూర్తిచేశారు. మృతుల్లో కేశవరావు సహా ఐదుగురు తెలుగువారు కాగా.. మొత్తం మృతుల్లో 14 మంది మహిళలు ఉన్నారు. ఎదురుకాల్పుల ఘటనలో మృతి చెందిన జవాన్ల సంఖ్య రెండుకి చేరింది. జవాన్లు రమేశ్ హేమ్లా, కోట్లూరాం కొర్రంల పార్థివదేహాలకు ఛత్తీస్‌గఢ్ హోం మంత్రి విజయశర్మ నివాళులర్పించారు. నంబాల కేశవరావుపై వివిధ రాష్ట్రాలు ప్రకటించిన రివార్డు మొత్తం రూ.10 కోట్లు ఉన్నట్లు ఛత్తీస్‌గఢ్ డీజీపీ అరుణ్‌దేవ్ గౌతమ్ వెల్లడించారు. ఎదురుకాల్పుల్లో ఏపీకి చెందిన నంబాల కేశవరావు ఎలియాస్ బస్వరాజ్, సజ్జా నాగేశ్వరరావు ఎలియాస్ జంగు (రాష్ట్ర జోనల్ కమిటీ సభ్యుడు), తెలంగాణకు చెందిన సంగీత, భూమిక, బూర రాకేశ్ ఎలియాస్ యుగేంద్ర ఎలియాస్ వివేక్ ఉన్నారు. నంబాల అంగరక్షకులైన రోషన్ ఎలియాస్ టిప్పు, రాజు ఓయం ఉన్నారు.

## పహల్గాం ఘటన.. మళ్లీ నోరు పారేసుకున్న పాక్ ప్రధాని!

(మొదటిపేజీ తరువాయి)

దర్యాప్తునకు తాము సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. పహల్గాం ఉగ్రదాడికి వ్యతిరేకంగా భారత్ ఆపరేషన్ సిందూర్‌తో ప్రతీకారం తీర్చుకున్న విషయం తెలిసిందే. మే 7న పాక్, పీవోకేలోని ఉగ్రమూకల శిబిరాలను సైన్యం నేలమట్టం చేసింది. అనంతరం మే 8 నుంచి మూడు రోజుల పాటు సరిహద్దు ప్రాంతాల్లో పాక్ సైన్యం కాల్పులకు తెగబడుతూ.. పదే పదే కవ్వింపు చర్యలకు దిగడంతో భారత సైన్యం దీటుగా బదులిచ్చింది. భారత సైన్యం దాడుల్లో తీవ్రంగా నష్టపోయిన పాకిస్థాన్.. చివరకు కాల్పుల విరమణ ఒప్పందానికి రావడంతో సరిహద్దుల్లో పరిస్థితి సద్దుమణిగింది.

## మిస్ వరల్డ్ టాలెంట్ ఛాంపియన్ ఇండోనేసియా సుందరి

(మొదటిపేజీ తరువాయి)



భామ మోనికా కేజియా సెంబిరింగ్ పియానో వాయిస్తూ.. పాటపాడుతూ మైమరిపించి మొదటి స్థానంలో నిలిచారు. రెండో స్థానంలో మిస్ కామెరూన్ ఇస్సే ప్రిన్సెస్ నిలవగా, ఇటలీ భామ చైరా ఎస్పోసిటీ.. తన బ్యాలే నృత్యంతో ఆకట్టుకుని మూడో స్థానం సాధించారు. గురువారం సుమారు మూడు గంటల పాటు హైదరాబాద్ శిల్పకళావేదికలో అద్భుత ప్రదర్శనలు ఇచ్చారు. పోటాపోటీగా సాగిన ఆటపాటలు అందరినీ అలరించాయి. స్ వరల్డ్ టాలెంట్ ఫైనల్ ఈవెంట్స్‌లో మిస్ నైజీరియా వరల్డ్ చేసిన ఇండో ఆఫ్రికన్ డాన్స్ అందర్నీ ఆకట్టుకుంది. శ్రీలంక భామ ఆ దేశ సంప్రదాయ నృత్యంతో అలరించారు. ఐస్ స్కేటింగ్‌తో అద్భుత విన్యాసాలు చేసిన మిస్ నెదర్లాండ్స్ ప్రత్యేకంగా నిలిచారు. చెక్ రిపబ్లిక్ సుందరీమణి పియానో ద్వారా చక్కటి సంగీతాన్ని వినిపించారు. మిస్ బ్రెజిల్ తన అభిరుచి అయిన కథల గురించి 'ఐ లవ్ స్టోరీస్' అనే అద్భుత గీతం పాడి ఆకట్టుకున్నారు. అర్జెంటీనా సుందరి అర్బన్ డ్యాన్స్‌తో అలరించగా.. ఫ్లోర్ డాన్స్‌తో మైమరిపించిన ఎస్తోనియా సుందరీమణి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అర్బన్ డ్యాన్స్ మూవ్‌మెంట్స్‌తో మిస్ అర్జెంటీనా ఆకట్టుకున్నారు. వేల్స్ కంటెస్టెంట్.. సీపీఆర్ ఎలా చేయాలో వినూత్నంగా ప్రదర్శించారు. ఆస్ట్రేలియా అందగత్తె తన పాటతో అందర్నీ మైమరిపించారు. కెన్యా పోటీదారు డీజే ప్రదర్శనతో ఉర్రూతలూగించారు. చివరగా.. ఇరవై నాలుగు మంది సుందరీమణులు.. 'రానూ బొంబయికి రానూ..' అంటూ తెలుగు జానపద గీతానికి అద్భుతంగా డ్యాన్స్ చేసి మైమరిపించారు.

**నేడు హెడ్ టూ హెడ్ ఫైనల్..**

పోటీల్లో భాగంగా శుక్రవారం ట్రైడెంట్ హోటల్‌లో హెడ్ టూ హెడ్ ఫైనల్ జరగనుంది. టీహబ్‌లో రెండురోజుల పాటు నాలుగు గ్రూపులకు చెందిన అందాల భామలు తమ ప్రదర్శనలు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇందులో తదుపరి రౌండ్‌కు ఎంపికైన వారు హెడ్ టూ హెడ్ ఫైనల్‌లో పాల్గొంటారు.

## మన దళాలు పాకిస్థాన్‌ను మోకాళ్లపై నిలబెట్టాయి

(మొదటిపేజీ తరువాయి)

చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ద్వారా 22 నిమిషాల్లో తొమ్మిది భారీ ఉగ్రస్థావరాలను నేలమట్టం చేశామని వెల్లడించారు. ఆ చర్య ద్వారా మన మహిళల సిందూరాన్ని చెరిపేసిన వాళ్లను మట్టిలో కలిపేసినట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాల్లో అత్యాధునికంగా తీర్చిదిద్దిన 103 అమృత్ భారత్ రైల్వే స్టేషన్లను రాజస్థాన్‌లోని బీకానేర్‌లో గురువారం మోదీ వర్చువల్‌గా ప్రారంభించి జాతికి అంకితమిచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్న ప్రధాని ప్రసంగించారు. ఆ తర్వాత ప్రధాని మోదీ పాఠశాల విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం రాజస్థాన్‌లో రూ.26 వేల కోట్లతో చేపట్టనున్న వేర్వేరు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.

**'22 నిమిషాల్లోనే ఉగ్రవాదులను మట్టుబెట్టాం'**

"ఆపరేషన్ సిందూర్ పట్ల దేశ ప్రజలంతా గర్వపడుతున్నారు. త్రివిధ దళాలు చక్రవ్యూహాలు పన్ని శత్రువులను ఉక్కిరిబిక్కిరి చేశాయి. మన మహిళల సిందూరం చెరిపేసిన వాళ్లను మట్టిలో కలిపేశాం. పహల్గాం ఘటనకు జవాబుగా 22 నిమిషాల్లోనే ఉగ్రవాదులను మట్టుబెట్టాం. భారత్‌లో రక్తపుటేర్లు పారించినవాళ్లను ముక్కలు ముక్కలు చేశాం. ఉగ్రదాడికి భారత్ స్పందన ప్రతీకార క్రీడకాదు.. న్యాయానికి కొత్త రూపం. సమర్థ భారత రౌద్ర రూపం. ఉగ్రదాడి జరిగితే, మన సమాధానం ఇలాగే ఉంటుంది. ఉగ్రవాదులకు ఇకపై ఇలాంటి జవాబే దక్కుతుంది. పాక్‌తో వాణిజ్యంలేదు..చర్చలు లేవు. ఒకవేళ చర్చలంటూ జరిగితే అది పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌పైనే. దాయాది దేశపు అణు ముప్పు బెదిరింపులకు దేశం జడుసుకునేది లేదు..ఉగ్రదాడి జరిగితే కోలుకులేని విధంగా సమాధానం ఇస్తాం. ఎప్పుడు ఎలా దెబ్బకొట్టాలో సైన్యం చూసుకుంటుంది. ఉగ్రవాదులను, వారిని ప్రోత్సహించేవారిని ఒకటిగానే భావిస్తాం. మనదేశానికి చెందిన న్యాయబద్ధమైన నీటి వాటాలో ఒక చుక్క కూడా పాకిస్థాన్ పొందలేదు. ఉగ్రవాదులను ఎగుమతి చేస్తున్నంతకాలం మన పొరుగుదేశం ప్రతి పైసాను అడుక్కోవల్సిందే. సీమాంతర ఉగ్రవాదానికి దాయాది దేశం మద్దతు తెలిపినంత కాలం ఆ దేశంతో కుదుర్చుకున్న సింధూ జలాల ఒప్పందాన్ని మనం సుప్తచేతనావస్థలోనే ఉంచుతాం.

**మోదీ ఉన్నారనేది పాక్ మరిచిపోయింది'**

పాక్ ఎప్పుడూ మనతో నేరుగా యుద్ధం చేయలేదు. చేస్తే ఓటమి పాలవుతామని ఆ దేశానికి తెలుసు. అందుకే దొంగదెబ్బ తీయడానికి ఉగ్రవాదాన్ని ఎంచుకుంది. ఇక్కడ మోదీ ఉన్నారనే సంగతి మరిచిపోయినట్టుంది. రాజస్థాన్‌లోని వైమానిక స్థావరాన్ని ధ్వంసం చేయాలని ప్రయత్నించింది. కానీ, రాజస్థాన్ ఎయిర్‌బేస్‌ను పాకిస్థాన్ క్షిపణులు తాకలేకపోయాయి. మన వాయుసేన పాక్‌లోని ఎయిర్‌బేస్‌లను ధ్వంసం చేసింది" అని మోదీ పేర్కొన్నారు.

**'గతం కంటే ఆరు రెట్లు అధికంగా ఖర్చు చేస్తున్నాం'**

"ఇక్కడికి కర్ణిమాత ఆశీస్సులు తీసుకుని వచ్చా. గత 12 ఏళ్లుగా దేశంలో ఆధునిక మౌలిక సదుపాయాలు కల్పించే మహాయజ్ఞం జరుగుతోంది. గతంలో కంటే ఆరు రెట్లు ఆధికంగా మౌలిక సదుపాయాలపై ఖర్చు చేస్తున్నాం. కశ్మీర్ నుంచి అరుణాచల్‌ప్రదేశ్ వరకు మౌలిక సదుపాయాలు మెరుగుపరుస్తున్నాం. గతంలో రైల్వేస్టేషన్లు ఎలా ఉండేవి, ఇప్పుడెలా ఉన్నాయో ఆలోచించండి. అమృత్ భారత్ స్టేషన్లను ఆయా ప్రాంతాల ప్రత్యేకతలతో నిర్మించాం. ఈ రైల్వే స్టేషన్లకు ప్రజలే యజమానులు. శుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత కూడా ప్రజలదే" అని మోదీ చెప్పారు.

## దిల్లీలో భారీ ఉగ్రదాడికి ఐఎస్ఐ కుట్ర

(మొదటిపేజీ తరువాయి)

అందింది. కేంద్ర సంస్థలతో కలిసి దిల్లీ పోలీసులు సీక్రెట్ ఆపరేషన్ ప్రారంభించారు. అప్పటికే ఆ గూఢచారి అన్సారుల్ మియాన్ అన్సారీ దిల్లీకి చేరుకొని కొన్ని మిలిటరీ డాక్యుమెంట్లను సంపాదించాడు. ఫిబ్రవరి 15న దిల్లీలో అతడిని అరెస్టు చేసి కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. నేపాల్ మీదుగా పాకిస్థాన్‌కు తిరిగివెళ్లేందుకు అన్సారీ ప్రయత్నిస్తుండగా పోలీసులకు చిక్కాడు. అన్సారీకి సాయం చేసిన రాంచీకి చెందిన అజామ్ అనే వ్యక్తిని కూడా పట్టుకున్నారు. వీరిద్దరూ పాక్‌లోని ఐఎస్ఐ హ్యాండ్లర్లతో నిరంతరం సంప్రదింపులు జరిపినట్లు గుర్తించారు. అనంతరం వీరిద్దరి తిహాడ్ జైలుకు తరలించి విచారించారు. ఈ విచారణలో ఐఎస్ఐ గూఢచర్యం చేసే నెట్‌వర్క్ గురించి అన్సారీ కీలక విషయాలు వెల్లడించినట్లు తెలుస్తోంది. నేపాల్‌కు చెందిన ఇతడు ఖతార్‌లో క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తుండగా ఐఎస్ఐకు చెందిన ఓ వ్యక్తితో పరిచయం ఏర్పడింది. అతడు అన్సారీని పాకిస్థాన్‌కు తీసుకెళ్లాడు. అక్కడ అతడికి కొన్ని రోజుల పాటు శిక్షణ ఇచ్చి దిల్లీ పంపించినట్లు విచారణలో తేలింది. అనంతరం అజామ్‌తో కలిసి మిలిటరీకి సంబంధించిన రహస్య సమాచారాన్ని సేకరించినట్లు అన్సారీ దర్యాప్తులో అంగీకరించినట్లు సమాచారం.

## కీర్తిచక్ర... రాంగోపాల్‌నాయుడు

(మొదటిపేజీ తరువాయి)

సమాచారం వచ్చింది. జమ్మూలోని కుప్వారా జిల్లాలో తోటి సైనికులతో కలిసి రాంగోపాల్ సోదాలు ప్రారంభించారు. అక్కడ ఇళ్లలో నక్కిన ఐదుగురు ఉగ్రవాదుల్లో ముగ్గురిని పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో రాంగోపాల్ కాల్చి చంపారు. మరొక ఉగ్రవాది తప్పించుకున్నాడు. అతని కోసం వెతుకుతుండగా రాంగోపాల్ బృందంపై ఐదో ఉగ్రవాది గ్రెనేడ్ విసిరాడు. దాని నుంచి చాకచక్యంగా తప్పించుకుని అతడిని మట్టుబెట్టి ఆపరేషన్ ముగించారు. రాంగోపాల్ చూపిన ధైర్యసాహసాలను పరిగణనలోని తీసుకుని... గతేడాది 'కీర్తిచక్ర' పురస్కారానికి ఎంపిక చేశారు.

# ఆర్థికసాయం కోరేందుకు... పెట్టుబడులు తెచ్చేందుకు..

*** దిల్లీ చేరుకున్న సీఎం చంద్రబాబు**
*** ఏడుగురు కేంద్ర మంత్రులతో భేటీ నేడు**
*** నీతి ఆయోగ్ పాలకమండలి సమావేశం రేపు**



దిల్లీ: రాష్ట్రానికి సంబంధించిన ముఖ్య అంశాలపై కేంద్ర మంత్రులతో చర్చించేందుకు, నీతి ఆయోగ్ పాలకమండలి సమావేశంలో పాల్గొనేందుకు సీఎం చంద్రబాబు గురువారం రాత్రి దిల్లీ చేరుకున్నారు. శుక్రవారం ఉదయం నుంచి రాత్రి వరకూ హోంమంత్రి అమిత్‌షా సహా ఏడుగురు కేంద్ర మంత్రులను కలవనున్నారు. ఉదయం 10 గంటలకు కేంద్ర పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్‌జోషీ, 11 గంటలకు రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్, మధ్యాహ్నం 12 గంటలకు జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్, ఒంటి గంటకు కేంద్ర శాస్త్ర సాంకేతిక వ్యవహారాల శాఖ మంత్రి జితేంద్రసింగ్, 3 గంటలకు ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్, సాయంత్రం 4 గంటలకు అమిత్‌షా, రాత్రి 9 గంటలకు ఎలక్ట్రానిక్స్, ఐటీ, రైల్వే శాఖల మంత్రి అశ్వినీవైష్ణవ్‌లను సీఎం చంద్రబాబు కలవనున్నారు. గ్రీన్‌ఎనర్జీ, ఆంధ్రప్రదేశ్‌లో రక్షణ ఉత్పత్తుల తయారీ, ఏరోస్పేస్ హబ్ ఏర్పాటు, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, జల్‌జీవన్ మిషన్ అమలుకు సహకారం, రాష్ట్రానికి మెరుగైన ఆర్థిక సాయం, ఎలక్ట్రానిక్స్, ఐటీ పరిశ్రమల ఏర్పాటులో సహకారం, కొత్త క్రిమినల్ చట్టాల అమలు గురించి చర్చించనున్నారు. రాష్ట్రంలో కొత్తగా పరిశ్రమలు ఏర్పాటుచేసి యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు కల్పించాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నందున అందుకు కేంద్రం తరపున సహకారం అందించాలని చంద్రబాబు కోరనున్నారు. సాగునీరు, తాగునీరు, ఇతర మౌలిక వసతుల ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయడానికి ఆర్థికంగా, అనుమతుల పరంగా వేగంగా చేయూతను ఇవ్వాలని విజ్ఞప్తి చేయనున్నారు. పలువురు ప్రముఖ పారిశ్రామికవేత్తలనూ కలిసి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆహ్వానించనున్నారు. దిల్లీ చేరుకున్న చంద్రబాబుకు తెదేపా ఎంపీలు స్వాగతం పలికారు.

భారత్ మండపంలో ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో శనివారం జరిగే నీతి ఆయోగ్ పాలకమండలి 10వ సమావేశంలో చంద్రబాబు పాల్గొననున్నారు. ఉదయం 8.45 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సమావేశం ఉంటుంది. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు, అడ్మినిస్ట్రేటర్లు పాల్గొంటారు. మోదీ అధ్యక్షోపన్యాసం తర్వాత అన్ని రాష్ట్రాల సీఎంలకూ మాట్లాడే అవకాశం కల్పిస్తారు. వికసిత్ రాష్ట్రం, వికసిత్ భారత్ 2047, పారిశ్రామిక ప్రోత్సాహకం, యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పన, ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో తయారీ, సేవా రంగాలను ప్రోత్సహించేందుకు అవసరమైన వాతావరణాన్ని సృష్టించడం, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎంఎస్ఎంఈ రంగాన్ని ప్రోత్సహించడం, హరిత ఇంధనం, సర్క్యులర్ ఎకానమీలో కొత్త అవకాశాలు అందిపుచ్చుకోవడం గురించి చర్చిస్తారు.



# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | శుక్రవారం 23-05-2025 | సంపుటి - 24 | సంచిక - 21 | రూ : 4 | పేజీలు: 8


## మిస్ వరల్డ్ టాలెంట్ ఛాంపియన్
# ఇండోనేసియా సుందరి



- శిల్పకళా వేదికపై పోటాపోటీగా సాగిన నైపుణ్య ప్రదర్శనలు
- జానపద గీతానికి నృత్యంతో ఉర్రూతలూగించిన అందగత్తెలు

**మే 22, హైదరాబాద్:** హైదరాబాద్: తమ ప్రతిభాపాటవాలను మిస్ వరల్డ్ పోటీదారులు చాటుకున్నారు. పోటాపోటీగా నైపుణ్యాలను ప్రదర్శించారు. గురువారం శిల్పకళా వేదికగా జరిగిన మిస్ వరల్డ్ టాలెంట్ ఫినాలేలో 24 దేశాల అందగత్తెలు పోటీపడగా ఇండోనేసియా

తరువాయి 2లో

## ఎన్‌కౌంటర్ మృతుల్లో
# ఐదుగురు తెలుగువారు

- 14 మంది మహిళలు..
- మొత్తం 27 మృతదేహాలు నారాయణపుర్‌కు తరలింపు
- మృతి చెందిన జవాన్ల సంఖ్య రెండుకి చేరిక

2లో




## పహల్గాం ఘటన..
# మళ్లీ నోరు పారేసుకున్న పాక్ ప్రధాని!

**మే 22 :** పహల్గాం ఉగ్రదాడి ఘటన దురదృష్టకరమంటూనే పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మళ్లీ నోరు పారేసుకున్నారు. 1971 యుద్ధం నాటి ఓటమికి తాము ప్రతీకారం తీర్చుకున్నామంటూ అసంబద్ధ వ్యాఖ్యలు చేశారు. భారత్ పాక్ మధ్య ఇటీవల నెలకొన్న యుద్ధ వాతావరణం ప్రమాదకర మలుపు తీసుకొని ఉండేదన్నారు. భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో ముజఫరాబాద్‌లో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం చెక్కులను అందజేశారు. ''పహల్గాం ఘటన దురదృష్టకరం. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు ఏ క్షణంలోనైనా తీవ్ర రూపం దాల్చే పరిస్థితులు కనిపించాయి'' అని వ్యాఖ్యానించారు. ఉగ్రదాడి ఘటనపై నిష్పాక్షిక దర్యాప్తు జరపాలని కోరినా భారత్ దాన్ని తిరస్కరించిందన్నారు. పహల్గాం ఘటనపై అంతర్జాతీయ స్థాయి

తరువాయి 2లో





## కీర్తిచక్ర...
# రాంగోపాల్‌నాయుడు

- ధైర్య సాహసాలతో ఉగ్రవాదులను మట్టుబెట్టిన సిక్కోలు వాసి
- రాష్ట్రపతి చేతుల మీదుగా పురస్కార ప్రదానం

**మే 22 :** సంతబొమ్మాళి : శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం నగిరిపెంటకు చెందిన మేజర్ మల్లా రాంగోపాల్‌నాయుడికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కీర్తిచక్ర పురస్కారాన్ని ప్రదానం చేశారు. దిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో గురువారం గ్యాలంట్రీ అవార్డుల ప్రదానోత్సవంలో భాగంగా ఈ పురస్కారాన్ని అందించారు. 2023 అక్టోబరు 26న ఉగ్రవాదులు చొరబాటుకు ప్రయత్నిస్తున్నారని

తరువాయి 2లో

## మన దళాలు పాకిస్థాన్‌ను
# మోకాళ్లపై నిలబెట్టాయి

- ఆ దేశ వైమానిక స్థావరాలను మన వాయుసేన ధ్వంసం చేసింది
- రాజస్థాన్ పర్యటనలో మోదీ
- నా రక్తనాళాల్లో ప్రవహించేది రుధిరం కాదు.. సిందూరం: ప్రధాని
- 18 రాష్ట్రాల్లో 103 అమృత్ భారత్ స్టేషన్లు వర్చువల్‌గా ప్రారంభం



**మే 22, జైపూర్:** సిందూరం గన్ పౌడర్‌గా మారితే పర్యవసానం ఎలా ఉంటుందో ప్రపంచంతో సహా శత్రువులకు అర్థమయిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. 'తన రక్తనాళాల్లో ప్రవహిస్తున్నది రుధిరం కాదు.. సిందూరమని' భావోద్వేగంగా తెలిపారు. పాకిస్థాన్‌ను మోకాళ్లపై నిల బెట్టాయంటూ భద్రతా దళాలపై ప్రశంసలు కురిపించారు. ఇకపై పాక్ పాల్పడే ప్రతి ఉగ్రదాడికి ఆ దేశానికి భారీ మూల్యం తప్పదని హెచ్చరించారు. పహల్గాం ముష్కరదాడికి ప్రతిగా

తరువాయి 2లో

## దిల్లీలో భారీ ఉగ్రదాడికి
# ఐఎస్ఐ కుట్ర

- భగ్నం చేసిన నిఘా సంస్థలు

**మే 22, దిల్లీ:** పహల్గాం ఘటన కంటే కొన్ని వారాల ముందే దిల్లీలో భారీ ఉగ్రదాడికి పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ కుట్ర పన్నినట్లు తాజాగా బయటికొచ్చింది. నేపాల్ గూఢచారితో ఐఎస్ఐ పన్నిన ఈ కుట్రను మన నిఘా సంస్థలు సీక్రెట్ ఆపరేషన్‌తో భగ్నం చేశాయి. భారత సాయుధ దళాలకు సంబంధించిన రహస్య పత్రాలు, కీలక ప్రదేశాల ఫొటోలను సేకరించడం కోసం పాక్ ఐఎస్ఐ తమ గూఢచారిని నేపాల్ మీదుగా దిల్లీకి పంపించినట్లు ఈ ఏడాది జనవరిలో ఇంటెలిజెన్స్ ఏజెన్సీలకు సమాచారం

తరువాయి 2లో






## రాష్ట్రంలో రైల్వే అభివృద్ధికి
# ఎన్ని నిధులైనా ఇస్తాం

- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి
- బేగంపేట, కరీంనగర్, వరంగల్ స్టేషన్లను వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని

**మే 22, హైదరాబాద్, కరీంనగర్ బేగంపేట, కరీంనగర్** సంక్షేమ విభాగం, గిర్మాజీపేట(వరంగల్): తెలంగాణలో రైల్వే నెట్‌వర్క్ అభివృద్ధికి ఎన్ని రూ.వేల కోట్ల నిధులైనా ఖర్చు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్ర బొగ్గు, గనుల మంత్రి కిషన్‌రెడ్డి ప్రకటించారు. పలు కొత్త రైల్వే లైన్లకు, స్టేషన్లకు భూములు అవసరమని, వేగంగా భూసేకరణ చేయాలని

తరువాయి 2లో

## ఐదు లక్షల మందికి
# రాజీవ్ యువవికాసం

- నాలుగేళ్లలో మహిళా సంఘాలకు రూ.లక్ష కోట్ల రుణాలు
- ఎస్ఎల్‌బీసీ సమావేశంలో భట్టి విక్రమార్క

**మే 22, హైదరాబాద్:** రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని 5 లక్షల మంది నిరుద్యోగ యువతకు రాజీవ్ యువవికాసం పథకం కింద జూన్ 2న మంజూరు పత్రాలను ఇస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఈ పథకం కింద రూ.9 వేల కోట్లతో చేపడుతున్న ఈ పథకానికి ప్రభుత్వం రూ.6,250 కోట్లను సబ్సిడీగా ఇస్తోందన్నారు. పథకాన్ని విజయవంతం చేసేందుకు బ్యాంకులు సహకరించాలని, ప్రతీబ్యాంకు నోడల్ అధికారులను నియమించి సమన్వయం చేయాలన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు నిరుడు వడ్డీ లేకుండా రూ.20,000 కోట్లకు పైగా రుణాలిచ్చామని, రానున్న నాలుగేళ్లలో మహిళా సంఘాలకు రూ.లక్ష కోట్ల

తరువాయి 2లో



# అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన గొప్ప మహనీయులు భాగ్యరెడ్డి వర్మ

*** డిఎస్పీ రెహమాన్**

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన గొప్ప మహనీయులు, గొప్ప సంఘసంస్కర్త భాగ్యరెడ్డి వర్మ అని కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో గురువారం భాగ్యరెడ్డి వర్మ జయంతిని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ భాగ్యరెడ్డి అసలు పేరు మ్యాదరి భాగయ్య అని,ఎన్నో పోరాటాల ఫలితంగా వర్మ అనే బిరుదు వచ్చిందని అన్నారు.సమాజంలో అందరూ సమానమే అని,సమసమాజ నిర్మాణం కోసం పోరాటం చేసారని అన్నారు.అణగారిన,దళితుల అభివృద్ధికి విద్యాసంస్థలు నెలకొల్పి వారి జీవితాల్లో విద్య తో వెలుగులు నింపారని కొనియాడారు.జగన్



మిత్ర మండలిని స్థాపించి దళితుల చైతన్యం కోసం పాటుపడ్డారని అన్నారు.దేవదాసి,జోగిని వ్యవస్థకు వ్యతిరేకంగా ఉద్యమాలు నడిపి వారి కోసం కృషి సల్పారని అన్నారు. వారి జీవితం ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, అడ్మిన్ ఆర్.ఐ లాల్ బాబు, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,ఎం.టి.ఓ సుధాకర్,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ గ్రామంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : హనుమాన్ జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ ఆలయాన్ని బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి నల్ల జై శంకర్ గౌడ్ సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ హనుమాన్ భక్తి, ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కట్టుబడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్త మండలి అధ్యక్షులు, సభ్యులు , బీజేపీ నాయకులు, హనుమాన్ భక్తి మండలి సభ్యులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై భక్తిశ్రద్ధలతో వేడుకల్లో పాల్గొన్నారు.

## ఆంజనేయుడిలా అసాధ్యాన్ని సుసాధ్యం చేసే తెగువ అందరిలో రావాలి

*** త్రీటౌన్ సిఐ శివప్రసాద్**



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: ఉన్నతమైన ఆలోచనా విధానం, అసాధ్యాన్ని సుసాధ్యం చేసే తెగువ ఆంజనేయుడదని ఆ స్వామినీ నమ్ముకున్న వారికి ఎలాంటి భయం అవసరం లేదని త్రీటౌన్ సిఐ శివప్రసాద్ అన్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం రైతు బజార్ వద్ద చత్రపతి శివాజీ మహారాజ్ సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హనుమాన్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అసాధారణ కార్యదక్షత, భయాన్ని, నిరాశ నిస్పృహలను దరిచేరనివ్వని ధీశక్తి ఆంజనేయుడి సొంతం అన్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా ఆ శ్రీరామ భక్తుడి ఆశీస్సులతో దేశంలోని ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని కోరుకుంటున్నానని అన్నారు.కమిటీ నిర్వాహకులు సిఐను శాలువాతో సన్మానించించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రేఖ రాజు, నమ్మి జగదీశ్, సుంకు కనకరాజు, పెద్దిరెడ్డి గోపి, అత్తులూరి అరుణ్, తెలంగాణ సురేష్, సుదర్శన్, నారాయణ సింగ్, ఏమునూరి శివ కృష్ణ, శీలం సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ కు ప్రశంస పత్రం అందజేత



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: పోలీస్ శాఖలోని వివిధ విభాగాలలో పనిచేస్తూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందికి బుధవారం హైదరాబాదులోని డీజీపీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది.ఇందులో భాగంగా కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ పొక్సో కేసులలో త్వరతగతిన దర్యాప్తు పూర్తి చేసి కేసుల పరిష్కారానికి కృషి చేసినందులకుగాను డీజిపి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకోవడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు గురువారం తమ కార్యాలయంలో డిఎస్పీ రెహమాన్ ని ప్రత్యేకంగా అభినందించారు.



## బూటకపు ఎన్ కౌంటర్ పై న్యాయ విచారణ జరిపించాలి

*** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌనీ నాగేశ్వరరావు**

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: సిపిఐ మావోయిస్టు కేంద్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ నంబాల కేశవరావు తో పాటు మరో 30 మంది ఆదివాసీల బూటకపు ఎన్కౌంటర్ను ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఖండించాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌనీ నాగేశ్వరరావు అన్నారు.గురువారం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది అనంతరం ఆయన మాట్లాడుతూ భూమి బుక్తి ఈ దేశ విముక్తి కోసం ఉన్నత చదువు ఉన్నత కుటుంబాలను వదిలి విప్లవోద్యమంలో ప్రయాణం చేశారని పేద ప్రజల హక్కుల కోసం ఆదివాసీల హక్కుల కోసం ఈ దేశ భవిష్యత్తు కోసం పోరాటాల నిర్వహించారని వారన్నారు. గతంలోనే శాంతి చర్చలకు సిద్ధమని మావోయిస్టు పార్టీ లేక పంపినప్పటికీ కనీసం చర్చించకుండా వారిని ఉగ్రవాదుల కంటే దారుణంగా హెచ్చరిక లేకుండా కాల్చి చంపుతున్నారని దీనిని ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఖండించాలని వారు అన్నారు. పహాల్గాం లో పాల్గొన్న ఉగ్రవాదుల ఉనికిని కూడా కనిపెట్టలేని ఈ దేశాలు మన దేశంలో కన్జసంపద దోపిడీకి వ్యతిరేకంగా కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా ఆదివాసుల కోసం పేద బడుగు బలహీన వర్గాల కోసం పోరాడుతున్న ఈ దేశ పౌరుని మనమే చంపుకోవడం సిగ్గుచేటని ఆయన అన్నారు తక్షణమే కాల్పుల విరమణ చేసి ఆపరేషన్ కగారిని రద్దుచేసి మావోయిస్టు పార్టీతో శాంతి చేర్చారు జరపాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు విరమల్ల సురేష్ ,కిరణ్, క్రాంతి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పాలన చేతగాక పాలిట్రిక్స్ ప్లే చేస్తున్న సిఎం రేవంత్ రెడ్డి

**- కెటిఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్, బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి**



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: పాలన చేతగాక సిఎం రేవంత్ రెడ్డి పాలిట్రిక్స్ ప్లే చేస్తున్నారని కెటిఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్, బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి అన్నారు. ముస్తాబాద్ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో గురువారం వారు విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను మళ్లించడానికి కేసీఆర్కు నోటీసులు ఇచ్చి ప్రజల దృష్టిని మళ్లించి, పూట గడుపుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఎడారిగా మారిన తెలంగాణ కోసం ఉద్యమించి ప్రజలందరినీ ఉద్యమంలో భాగస్వాములను చేసి రాష్ట్రాన్ని సాధించి, సాధించుకున్న రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా 10 ఏళ్ల పాలనను అద్భుతంగా అందించి తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిలో నిలిపిన మాజీ సీఎం కేసీఆర్కు నోటీసులు ఇవ్వడం అంటే యావత్ తెలంగాణను అవమానించడమేనని అన్నారు. తెలంగాణ రైతాంగం కొరకు చిరకాలం నిలుచుండే విధంగా 50 లక్షల ఎకరాల పంట పొలాలను కోటి ఎకరాలుగా తీర్చిదిద్ది తెలంగాణ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసిన కారణజన్ముడు కేసీఆర్ అని, కేసీఆర్ అంటే తెలంగాణ ప్రజల గుండెల్లో గూడుకట్టుకున్న గొప్ప నాయకుడని, ఆయనతో పెట్టుకోవడం అంటే కొరివితో తల గోక్కోవడమేనని, ఇదంతా కాంగ్రెస్ పార్టీ డైవర్షన్ పొలిటిక్స్ అని ఆరోపించారు. ఈ నోటీసుల వల్ల ఏం ఒరిగేది లేదని, పోయేదేమి లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడం చేతగాక అనవసరమైన పాలిటిక్స్ చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, ప్రజలకు అన్ని తెలుసని ప్రజలు విజ్ఞులని, రేపు ఏ ఎన్నిక వచ్చిన ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీని ఎండగట్టడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. మరో 20 సంవత్సరాలు అయినా ఇక కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేది లేదని, కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డితో సహా అందరికీ తెలిసిపోయిందని, అందుకనే వచ్చినకాడికి దండుకొని బయటపడే ఆలోచనలో ఉన్నారని అన్నారు. ఈ సమావేశంలో తుమ్మనపల్లి శేఖర్ చారి, మొలిగె మహేందర్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



కుత్బుల్లాపూర్ ప్రజాస్ఫూర్తి : హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి నిజాంపేట్ లో వెలిసినటువంటి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అనంతరం శ్రీ అభజాంజనేయ స్వామి వారి ఆలయాన్ని దర్శించుకుని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అభయాంజనేయ స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంగా శ్రీనివాసరావు, మౌలేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.......

## మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం



యాదాద్రి భువనగిరి, ప్రజా స్ఫూర్తి : భువనగిరి మండల పరిధిలోని వడాయిగూడెం గ్రామానికి చెందిన సూక్కల స్వామి చంద్రయ్య యాదవ్ ఇటీవల అనారోగ్యానికి గురై మరణించడం జరిగింది భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ భారతీయ జనతా పార్టీ నేషనల్ కౌన్సిల్ నెంబర్ సహకారంతో 5000/ ఆర్థిక సాయం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో బీబీనగర్ మండలం భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి కడెం పాండు , భారతీయ జనతా యువమోర్చా మండల అధ్యక్షులు కసగోని వంశి గౌడ్ ఉపాధ్యక్షులు ప్రదీప్ వంశి, చింటూ వడాయిగూడెం బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు శెట్టి వంశీ యాదవ్ చుక్కల శ్రీశైలం యాదవ్ మాటూరి ఉపేందర్ గౌడ్ చుక్కల సురేష్ యాదవ్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కోట నవీన్ పబ్బాల ప్రశాంత్ చుక్కల నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# టి కన్సల్ట్, డాక్టర్ బు అబ్దుల్లా సహకారంతో అందిస్తున్న యునిక్ హైర్

*** యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు విస్తరణ**

యాదాద్రి భువనగిరి, ప్రజా స్ఫూర్తి దుబాయ్, యూఏఈ, మే 22, 2025: అంతర్జాతీయ ఐ టీ కన్సల్టింగ్, సేవల సంస్థ అయిన యూనిక్ హైర్ తాజాగా తన సేవలను యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు విస్తరించింది. తద్వారా అంతర్జాతీయ విస్తరణ వ్యూహంలో ముందడుగు వేసింది. యూఏఈ బిజినెస్ ఎనేబ్లర్ అయిన టి కన్సల్ట్ సంస్థతో కలిసి వ్యూహాత్మక భాగస్వామ్యం ద్వారా ఇది సాధ్యమైంది. టి కన్సల్ట్ ఛైర్మన్ సందీప్ మక్తల, ఎమిరాటీ వ్యాపారవేత్త డాక్టర్ బు అబ్దుల్లాల సమక్షంలో దీన్ని అధికారికంగా ప్రకటించారు. యూనిక్ హైర్ యూఏఈ లోగోను డాక్టర్ బు అబ్దుల్లా ఆవిష్కరించడంతో ఈ కార్యక్రమం అధికారికంగా ప్రారంభమైంది. దీంతో కంపెనీకి ఆవిష్కరణలపై ఉన్న నిబద్ధత, అంతర్జాతీయ సహకారం మరోసారి రుజువయ్యాయి. ఉన్నతస్థాయి వ్యూహాత్మక సమావేశంలో యూనిక్ హైర్ సంస్థ తన విజనరీ నియామక పద్ధతిని ఆవిష్కరించింది. తద్వారా అంతర్జాతీయంగా ఉన్న ఉద్యోగావకాశాలను అందరికీ అందిస్తోంది. "టి కన్సల్ట్, డాక్టర్ బు అబ్దుల్లాల మద్దతుతో ఈ మైలురాయి




చేరుకోవడాన్ని చాలా గౌరవంగా భావిస్తున్నాం. ఈ భాగస్వామ్యం మా విలువలైన చేరిక, ఆవిష్కరణ, అంతర్జాతీయ ప్రభావం అన్నింటినీ ప్రతిబింబిస్తుంది" అని యూనిక్ హైర్ వ్యవస్థాపకుడు, డైరెక్టర్ బాల ఎం., యూనిక్ హైర్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ వంశీకృష్ణ అన్నారు.

### విభిన్నమైన అంతర్జాతీయ టాలెంట్ మోడల్

తన పేరుకు తగినట్లుగా యూనిక్ హైర్ సంస్థ నైపుణ్యం ఉన్నవారికి దేశాల సరిహద్దులు అనేవి ఒక లెక్క కాదని విప్లవాత్మకంగా నిరూపిస్తోంది. 10వేల మంది అంతర్జాతీయ అభ్యర్థులను ఎంపిక చేసుకుని, వారికి నైపుణ్యాలు సమకూర్చి ఉద్యోగాలు ఇవ్వాలన్న ప్రణాళికతో ఈ కంపెనీ ఆసియా, మధ్యప్రాచ్యం, ఇతర దేశాల్లోని పలు విశ్వవిద్యాలయాలతో భాగస్వామ్యం ఏర్పాటు చేసుకోనుంది. అంతర్జాతీయ విద్యార్థులకు ఇందులో భాగంగా అత్యాధునిక శిక్షణ ఇచ్చి, వారికి టెక్నాలజీ రంగంలో ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పించనుంది. ఈ విధానం వల్ల ఇద్దరికీ ప్రయోజనం కలుగుతుంది. అంతర్జాతీయ విద్యార్థులకు అసలైన పని వాతావరణంలో అనుభవం వస్తుంది. అదే సమయంలో భారతీయ స్టార్టప్‌లు, ఎస్ఎంఈలకు అంతర్జాతీయంగా ఉన్న నిపుణులతో పనిచేయించుకునే అవకాశం వస్తుంది. దీనివల్ల ఆవిష్కరణలు, అంతర్జాతీయంగా నిపుణులైన ఉద్యోగులు లభిస్తారు. "అంతర్జాతీయ వ్యాపారాల భవిష్యత్తు అంతా సరిహద్దుల్లేని సహకారం మీదే ఆధారపడుతుంది. విద్యా వ్యవస్థలకు, కొత్తగా వస్తున్న వ్యాపారాలకు ఒక అనుసంధానంగా ఉండే ఈ కార్యక్రమం వల్ల అంతర్జాతీయంగా ఎక్కడైనా పనిచేసేందుకు సిద్ధంగా ఉన్న నిపుణులైన ఉద్యోగులు అందుబాటులోకి వస్తారు" అని టి కన్సల్ట్ ఛైర్మన్ సందీప్ మక్తల అన్నారు.

### ప్రాంతీయ ఆవిష్కరణ, అంతర్జాతీయ విజన్

యూఏఈలో అడుగుపెట్టడం ద్వారా యూనిక్ హైర్ సంస్థ అంతర్జాతీయ నియామకాల చొరవలో మొదటి దశ మొదలైంది. ముందుగా మధ్యప్రాచ్యంతో మొదలుపెట్టి క్రమంగా ఇదే పద్ధతిని ఇతర ప్రాంతాలకూ విస్తరించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. తద్వారా నిపుణులకు అంతర్జాతీయంగా అవకాశాలు కల్పిస్తుంది.

# హైదరాబాద్‌కు 2వేల ఎలక్ట్రిక్ బస్సులు కేటాయిస్తాం

**: కేంద్రమంత్రి కుమారస్వామి**




దిల్లీ: ప్రధాన మంత్రి ఈ డ్రైవ్ పథకంకింద హైదరాబాద్‌కు 2వేల ఎలక్ట్రిక్ బస్సులు కేటాయిస్తామని కేంద్ర మంత్రి కుమారస్వామి తెలిపారు. రాష్ట్రాలకు ఎలక్ట్రిక్ బస్సుల కేటాయింపుపై కుమారస్వామి గురువారం ఓ ప్రకటన చేశారు. పీఎం ఈడ్రైవ్ కింద 11వేల ఈ బస్సులు మంజూరు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. సుమారు 11వేల ఈబస్సులను 5 నగరాలకు కేటాయిస్తామన్నారు. వీటిలో బెంగళూరుకు 4,500, దిల్లీకి 2,800, అహ్మదాబాద్‌కు 1000, సూరత్‌కు 600 బస్సులు కేటాయిస్తామని పేర్కొన్నారు. మొత్తం 14,028 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. పీఎం ఈడ్రైవ్ కింద ఎలక్ట్రిక్ బస్సుల కోసం కేంద్రం రూ.10,900 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.

## సరస్వతి పుష్కరాలకు వెళ్తోన్న భక్తుల ఆటో కారు ఢీ.. ఇద్దరి మృతి

కాటారం: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం టోల్‌గేట్ వద్ద రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. జాతీయ రహదారిపై కారు, ఆటో ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు, నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానికులు వరంగల్ ఎంజీఎంకు తరలించారు. సరస్వతి పుష్కరాలకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. మృతులు




విష్ణు(17), రజిత(28) భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం నైన్‌పాకకు చెందిన వారిగా గుర్తించారు.

## టీజీపీఎస్సీ గ్రూప్-2 అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన షెడ్యూల్ ఖరారు

గ్రూప్ 2 అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలనకు షెడ్యూల్‌ను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ఖరారు చేసింది. ఈ నెల 29 నుంచి జూన్ 10 వరకు ధ్రువపత్రాలను పరిశీలించనున్నట్లు వెల్లడించింది. షెడ్యూల్ ప్రకారం ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం 1.30గంటల వరకు; అలాగే.. మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5.30గంటల వరకు నాంపల్లిలోని పబ్లిక్ గార్డెన్స్‌లో సురవరం ప్రతాప్ రెడ్డి యూనివర్సిటీ (గతంలో శ్రీ పొట్టి శ్రీరాములు వర్సిటీ)లో సర్టిఫికెట్ల వెరిఫికేషన్ చేపట్టనున్నట్లు పేర్కొంది. ఎంపికైన అభ్యర్థుల హాల్‌టికెట్ నంబర్లతో పాటు వెరిఫికేషన్ కొరకు ఏయే సర్టిఫికెట్లు తీసుకొని వెళ్లాలో ప్రత్యేక జాబితాను విడుదల చేసింది. ధ్రువపత్రాల పరిశీలనకు




ఎంపికైన అభ్యర్థుల జాబితాను https://www.tgpsc.gov.inలో అందుబాటులో ఉంచినట్టు టీజీపీఎస్సీ తెలిపింది. ధ్రువపత్రాల పరిశీలనకు హాజరయ్యే అభ్యర్థులు ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో పాటు ఒక సెట్ స్వయంగా సంతకం చేసిన (సెల్ఫ్ అటెస్టెడ్) ఫొటో కాపీలు తీసుకురావాలని సూచించింది. హాజరు కాలేని అభ్యర్థులు, వెబ్ ఆప్షన్స్ సరిగా నమోదు చేయని వారిని అనర్హులుగా ప్రకటించి.. ఖాళీలు మిగిలిన సందర్భంలో అవసరమైతే అదనంగా ఇతర అభ్యర్థులను ధ్రువపత్రాల పరిశీలనకు పిలుస్తామని టీజీపీఎస్సీ పేర్కొంది.

## కాళేశ్వరంపై విచారణ పూర్తయ్యాక.. నోటీసులు ఇవ్వడమేంటి?

**: కేటీఆర్**

హైదరాబాద్: కాళేశ్వరం విషయంలో నిజం నిలకడగా తెలుతుందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. ఒక బ్యారేజీలో 2 పగుళ్లు వస్తే ఏదో అయినట్లు చేస్తున్నారని విమర్శించారు. మేడిగడ్డ పగుళ్లకు బహుశా కాంగ్రెస్ వాళ్లే కారణం కావొచ్చని ఆరోపించారు. వాళ్లే మేడిగడ్డకు బాంబులు పెట్టారని అనుమానం వ్యక్తం చేశారు. కమీషన్ల నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికే కాళేశ్వరం డ్రామా ఆడుతున్నారని మండిపడ్డారు. ఘోష్ విచారణ పూర్తయిందని అని చెప్పి.. ఇప్పుడు నోటీసులు ఇవ్వడమేంటని ప్రశ్నించారు. ‘‘సీఎం రేవంత్‌రెడ్డి అపరిచితుడిలా ఉన్నారు. అప్పు పుట్టలేదని రెమో అం



టారు.. రూ.లక్షా 60వేల కోట్లు రాము అప్పు చేశారు. ఉన్న డిక్లరేషన్లకే దిక్కు లేదు.. ఇప్పుడు నల్లమల డిక్లరేషన్ ఎందుకు? నెల రోజులుగా సీఎం మదిలో ఉన్నవి వరల్డ్ బ్యూటీస్, కేసీఆర్‌కు నోటీసులు. మేము కట్టిన వాటి ముందు వరల్డ్ బ్యూటీస్ ఫొటోలు దిగుతున్నారు’’ అని కేటీఆర్ అన్నారు.

## తెలంగాణలో పలుచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం




హైదరాబాద్: తూర్పు మధ్య అరేబియా సముద్రం.. దక్షిణ కొంకణ్ గోవా తీర ప్రాంత సమీపంలో అల్పపీడనం ఏర్పడిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఇది ఉత్తరదిశగా కదులుతూ రాగల 36 గంటల్లో మరింత బలపడి వాయుగుండంగా మారే అవకాశం ఉందని పేర్కొంది. ఈనెల 27న పశ్చిమ మధ్య సమీప ఉత్తర బంగాళాఖాతం ప్రాంతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని, తదుపరి రెండు రోజుల్లో ఇది మరింత బలపడే సూచనలున్నాయని వాతావరణ కేంద్రం తెలిపింది. తెలంగాణలో ఇవాళ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ నుంచి అతి భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఇదే సమయంలో గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. శుక్రవారం, శనివారం కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణ కేంద్రం సంచాలకులు వివరించారు. రాగల 3 రోజులు గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 నుంచి 5 డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. 26, 27 తేదీల్లో ఏపీలో భారీ వర్షాలు పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఈనెల 27 నాటికి మరో అల్పపీడనం ఏర్పడే సూచనలు ఉన్నాయని, ఇది తర్వాత రెండు రోజుల్లో మరింత బలపడే అవకాశముందని పేర్కొంది. దీని ప్రభావంతో 26, 27 తేదీల్లో ఏపీలో భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ కేంద్రం తెలిపింది.

## కేసీఆర్ నివాసానికి వెళ్లిన హరీశ్‌రావు



సిద్దిపేట: భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ను మాజీ మంత్రి హరీశ్‌రావు కలిశారు. ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసానికి ఆయన వెళ్లారు. కాళేశ్వరం కమిషన్ నోటీసుల నేపథ్యంలో వీరి భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. ఈ అంశంలో తదుపరి కార్యాచరణపై నేతలిద్దరూ చర్చించే అవకాశం ఉంది. కేసీఆర్‌కు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇటీవల నోటీసులు ఇచ్చింది. ఆయనతో పాటు మాజీ మంత్రి హరీశ్‌రావు, భాజపా ఎంపీ ఈటల రాజేందర్‌కూ జారీ చేసింది. 15 రోజుల్లో కమిషన్ ఎదుట హాజరుకావాలని పేర్కొంది. కాళేశ్వరం ఎత్తిపోతలలో భాగంగా నిర్మించిన బ్యారేజీలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో హరీశ్‌రావు నీటిపారుదల శాఖ మంత్రి, ఈటల రాజేందర్ ఆర్థిక మంత్రిగా పనిచేశారు. ఈ నేపథ్యంలో వారిద్దరికీ కమిషన్ నోటీసులు జారీ చేసింది.

## దసరా రోజు కొమురవెల్లి రైల్వేస్టేషన్ ప్రారంభం

**: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

హైదరాబాద్: తెలంగాణలో రైల్వేల అభివృద్ధిని వేగంగా ముందుకు తీసుకెళ్తున్నామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. బేగంపేట, కరీంనగర్, వరంగల్‌లో అత్యాధునికంగా తీర్చిదిద్దిన అమృత్ భారత్ స్టేషన్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బేగంపేట రైల్వే స్టేషన్‌లో మహిళలే పని చేయబోతున్నారని తెలిపారు. దేశంలో 1,300 రైల్వేస్టేషన్లను అభివృద్ధి చేయాలని కేంద్రం నిర్ణయించిందన్నారు. ప్రమాదాలు జరగకుండా కవచ్ టెక్నాలజీని తీసుకొచ్చినట్లు తెలిపారు. ‘‘తెలంగాణలో అనేక అభివృద్ధి కార్యక్ర



మాలు జరుగుతున్నాయి. రూ.80 వేల కోట్ల పనులకు సంబంధించి ప్రణాళికలు చేస్తున్నాం. దసరా రోజు కొమురవెల్లి రైల్వే స్టేషన్‌ను ప్రారంభిస్తాం. ఎంఎంటీఎస్ రెండో ఫేజ్‌ను ప్రధాని మోదీ ప్రారంభించారు. యాదగిరిగుట్టకు కూడా ఎంఎంటీఎస్ పనులు ప్రారంభిస్తాం’’ అని కిషన్‌రెడ్డి తెలిపారు.

## తెలంగాణాలో మరో 11 జిల్లాల్లో రాపిడో సేవలు

భారతదేశంలోని ప్రముఖ రైడ్‌యాప్ రాపిడో, మరో 11 కొత్త నగరాల్లో బైక్, టాక్సీ, ఆటో సేవలను ప్రారంభించింది. దీంతో తెలంగాణ అంతటా పూర్తి కవరేజీ సాధించింది. సిద్దిపేట, మహబూబ్‌నగర్, సంగారెడ్డి, రామగుండం, నిజామాబాద్, నల్గొండ, భువనగిరి, కొత్తగూడెం, సూర్యాపేట, ఆదిలాబాద్, కామారెడ్డిలలో సేవల విస్తరణ తో రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో తన యాప్‌బేస్డ్ మొబిలిటీ సర్వీస్




అందిస్తోంది. భారతదేశం అంతటా 500 నగరాలను చేరుకోవాలనే రాపిడో లక్ష్యానికి చేరువైంది. ఇండియాలో రాపిడో ఇప్పటికే దేశవ్యాప్తంగా 9 మిలియన్లకు పైగా ఉద్యోగాలను సృష్టించిందని.. ఈ విస్తరణ ద్వారా, కంపెనీ మరో లక్ష కొత్త ఉద్యోగ అవకాశాలను తేనుందని అన్నారు కంపెనీ ప్రతినిధులు. ప్రస్తుతం రోజుకు దాదాపు 4 మిలియన్ల రైడ్‌లను అందిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా రాపిడో సహ వ్యవస్థాపకుడు పవన్ గుంటుపల్లి మాట్లాడుతూ తెలంగాణలో రాపిడో సేవలను ప్రవేశపెట్టడం పట్ల తాము సంతోషిస్తున్నామనీ, సురక్షిత, సౌకర్యవంతమైన రవాణాను మరింత అందుబాటులోకి తీసుకురావడం తమ లక్ష్యం అన్నారు. దీనివల్ల వందలాది మంది స్థానిక యువతకు జీవనోపాధి అవకాశాలు లభించి స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం అవుతుంది ” అని అన్నారు.

# తన తప్పులేదంటున్న జగన్.. విచారణ చేయాలని ఎందుకు చెప్పట్లేదు?

అమరావతి: జగన్ హయాంలో మద్యం మాఫియాపై రోజూ థ్రిల్లర్ సిరీస్‌లో కథనాలు వస్తున్నాయని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ''సీఎంగా చేసిన జగన్ పోలీసుల బట్టలూడదీస్తామనడం బాగోలేదు. జగన్ హయాంలో పోలీసులను ఎలా వాడుకున్నారో అందరికీ తెలుసు. తనకు వ్యతిరేకంగా ఉన్న నేతల వేధింపులకు పోలీసులను వాడుకున్నారు. రఘురామ సహా పలువురు నేతలను ఎలా వేధించారో తెలిసిందే. జగన్ హయాంలో జత్వానీ కేసులో పోలీసుల తీరు దారుణం. పోలీసులను తక్కువ చేసి మాట్లాడటం తగదు. తన



తప్పు ఉంటే విచారణ చేసుకోవాలని వైఎస్ఆర్ చెప్పేవారు. విచారణ చేసుకోవాలని చెప్పట్లేదంటే జగన్ దోషి అని తెలుస్తోంది. తన తప్పులేదంటున్న జగన్.. విచారణ చేయాలని ఎందుకు చెప్పట్లేదు. వైఎస్ఆర్ మాదిరిగా తప్పుంటే ఉరి తీయాలని ఎందుకు చెప్పట్లేదు. తన వెనుక ఉన్నది మచ్చలేని వారని వెనకేసుకొస్తున్నారు. తమ హయాంలో మద్యం కొనుగోలుకు డిజిటల్ పేమెంట్లు లేవని జగన్ చెప్పారు. గతంలో నగదు చెల్లింపులతో భారీ అవినీతి జరిగిందని తెలుస్తోంది'' అని షర్మిల ఆరోపించారు.

## తెలంగాణ సీఎం ఓఎస్డీ పేరుతో బెదిరింపులు.. మాజీ క్రికెటర్ అరెస్ట్

హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి ఓఎస్డీ పేరుతో బెదిరింపులకు పాల్పడుతోన్న ఆంధ్రా మాజీ రంజీ క్రికెటర్ బుడుమూరు నాగరాజును హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. శ్రీకాకుళం జిల్లా పొలాకి మండలం యవ్వారిపేటకు చెందిన నాగరాజు ర్యాపిడో, కంట్రీ డిలైట్ ఎండీలకు ఫోన్ చేసి డబ్బులు డిమాండ్ చేసినట్టు పోలీసులకు ఫిర్యాదులు అందాయి. తాను సీఎం ఓఎస్డీ అని చెప్పుకొంటూ పలు రియల్ ఎస్టేట్ కంపెనీల ఛైర్మన్‌లకు వాట్సాప్ మెసేజ్‌లు పంపాడు. ఓఎస్డీ పేరుతో నాగరాజు ఫేక్ ఈ మెయిల్ క్రియేట్ చేసినట్టు పోలీసులు గుర్తించారు. శ్రీకాకుళంలో నాగరాజును అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు సైబర్ క్రైమ్



పోలీసులు తెలిపారు. గతంలో కోడెల శివరాంపై తప్పుడు కేసులు పెట్టి.. ఈ మధ్యే వాటిని వెనక్కి తీసుకున్నాడు. 2023లో శ్రీకాకుళంలో 22 కిలోల గంజాయి తరలిస్తుండగా పోలీసులు నాగరాజును అరెస్టు చేశారు.

## భోగాపురం ఎయిర్‌పోర్టుకు 500 ఎకరాలు కేటాయిస్తూ ఉత్తర్వులు

అమరావతి: భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఏవియేషన్ హబ్ నిర్మాణంలో భాగంగా సిటీ సైడ్ డెవలప్‌మెంట్ కోసం 500 ఎకరాలు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జీవీఐఏఎల్ సంస్థకు 500 ఎకరాల భూ కేటాయింపునకు రాష్ట్ర క్యాబినెట్ ఇటీవలే ఆమోదం తెలిపింది. మాస్టర్‌ప్లాన్ ప్రకారం విమానాశ్రయం అభివృద్ధి కోసం 1,733 ఎకరాలు, జాతీయ రహదారి నుంచి విమానాశ్రయ అనుసంధానం కోసం 92 ఎకరాల మేర ప్రతిపాదన చేశారు. విమానాశ్రయంలో కార్గో ఏరియా కోసం 83.5 ఎకరాలు, నార్త్ టెర్మినల్ భవనం కోసం 98 ఎకరాలు, ఎయిర్ పోర్టు బౌండరీ కోసం 494 ఎకరాల మేర ప్రతిపాదించారు. నివాస ప్రాంతం, ఇతర అవసరాల కోసం



201 ఎకరాలు కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఏటా 36 మిలియన్ల మంది ప్రయాణికుల రాకపోకలకు వీలుగా మూడు దశల్లో అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణానికి మాస్టర్ ప్లాన్ రూపొందించారు. దీని ప్రకారం 2,703 ఎకరాలు కేటాయించాల్సి ఉన్నా.. వైకాపా ప్రభుత్వం 2,203 ఎకరాలు మాత్రమే కేటాయించింది. ప్రస్తుతం ప్రాజెక్టు వయబిలిటీతో పాటు భవిష్యత్ అవసరాలు, సిటీ సైడ్ డెవలప్‌మెంట్ కోసం 500 ఎకరాలు కేటాయిస్తూ కూటమి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

## నాగార్జున సాగర్ కుడి కాలువ నీరు విడుదల: మంత్రి నిమ్మల

వేసవి కాలం దృష్ట్యా చెరువులను నింపుకోవడానికి కేఆర్ఎంబీ ద్వారా నీటిని విడుదల చేశామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఈ క్రమంలో నాగార్జున సాగర్ కుడి కాలువ నుంచి గురువారం మధ్యాహ్నం నుంచి నీరు విడుదల చేయించాం అని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. సాగర్ కుడి కాలువ కింద ఉన్న పల్నాడు, గుంటూరు, బాపట్ల, మరియు ప్రకాశం జిల్లాల్లోని 447 మంచి నీటి చెరువులను ఈ నీటితో నింపనున్నామని పేర్కొన్నారు. కేవలం తాగునీటి అవసరాలకే వినియోగించుకునేలా ఇరిగేషన్, రెవిన్యూ, ఆర్ డబ్ల్యూఎస్ శాఖలు సమన్వయం చేసుకోవాలని మంత్రి



అధికారులను ఆదేశించారు. మూడు క్రాప్ హాలిడేల అనంతరం నాగార్జున సాగర్ ఆయకట్టుకు సాగు నీరు అందించి పుష్కలంగా పంట పండించాం అని, నేడు త్రాగు నీటి అవసరాలను సైతం తీర్చేలా ప్రణాళికాబద్ధంగా నీరందిస్తున్నాం అని మంత్రి నిమ్మల స్పష్టం చేశారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు భారీ ఊరట.. ప్రభుత్వం కీలక నిర్ణయం

ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం భారీ ఊరట కల్పించింది. 1/2019 సర్క్యులర్ ను పునరుద్ధరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు 48 మంది వేల ఆర్టీసీ ఉద్యోగులకు ఉపశమనం కలగనుంది. 1/2019 సర్క్యులర్ ను పునరుద్ధరించాలని ఆర్టీసీ ఉద్యోగులు ఇటీవల ఆందోళన వ్యక్తం చేశారు. చిన్న చిన్న తప్పులకు కూడా శిక్షలు విధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 1/2019 సర్క్యులర్ కు కట్టుబడి క్రమ శిక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీంతో ఈ సమస్యపై దృష్టి పెట్టిన ప్రభుత్వం కీలక చర్చలు జరిపింది. గత ప్రభుత్వం రద్దు చేసిన



1/2019 సర్క్యులర్ ను పునరుద్ధరించాలని నిర్ణయం తీసుకుంది. సిబ్బందిపై చర్యలకు ముందు ఈ సర్క్యులర్ అంశాలను పాటించాలని అధికారులను ఆదేశించింది. దీంతో ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై ఎన్ఎంయూ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు, మంత్రి రాంప్రసాద్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## కోవిడ్19 వ్యాప్తి.. ఏపీ సర్కార్ కీలక ఆదేశాలు

దేశవ్యాప్తంగా కరోనా కేసులువేగంగా పెరుగుతున్న నేపథ్యంలో అన్ని రాష్ట్రాలకు కేంద్ర ఆరోగ్య శాఖ కీలక ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. బహిరంగ ప్రదేశాల్లో మాస్క్ వాడాలని, దూరం పాటించాలని ప్రజలకు సూచించింది. ఆసుపత్రుల్లో కోవిడ్ వార్డులు, టెస్టింగ్ కిట్స్, ICU బెడ్స్, ఆక్సిజన్, వెంటిలేటర్లు సిద్ధం చేయాలని రాష్ట్రాలకు తెలిపింది. ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం ప్రజలకు కీలక సూచనలు చేసింది. ప్రజలు గుంపులుగా గుమిగూడ కూడదని, రైల్వే స్టేషన్స్, బస్ స్టేషన్స్, అన్ని పబ్లిక్ స్థలాల్లో కోవిడ్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని తెలిపింది. రద్దీ ప్రాంతాల్లో




మాస్కులు ధరించాలని, 60 ఏళ్లు దాటిన వృద్ధులు ఇంట్లోనే ఉండాలని పేర్కొంది. దగ్గినపుడు, తుమ్మినపుడు చేతులు అడ్డు పెట్టుకోవాలని.. చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవాలని సూచించింది. ఎవరకైనా కరోనా లక్షణాలు కనిపిస్తే క్వారంటైన్లో ఉండాలని.. వైద్యుల సలహాతో మందులు వాడాలని తెలియజేసింది.

## మరో రెండు రోజుల పాటు కస్టడీకి వల్లభనేని

గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి మరోసారి సైతం బిగ్ షాక్ తగిలింది. ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో గన్నవరం నియోజకవర్గంలో నకిలీ ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారని ఆయనపై ఇటీవల కేసు నమోదు అయిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ కేసులో మరింత విచారణ కోసం వల్లభనేనిని కస్టడీకి ఇవ్వాలని నూజివీడు కోర్టులో పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ధర్మాసనం పోలీసుల అభ్యర్థనకు అనుమతించింది. వల్లభనేని వంశీని రెండు రోజుల పాటు విచారించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో ఆయన్ను మరింత విచారించేందుకు పోలీసులు ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే పలు కేసుల్లో వల్లభనేని వంశీ రిమాండ్ ఖైదీగా జైలులో ఉన్నారు. ఈ తాజా కేసులోనూ ఆయనకు



మరోసారి చుక్కెదురు అయింది.

## విద్యార్థులకు అలర్ట్.. ఫలితాలు విడుదల

విద్యార్థులకు ఎన్టీయే నుంచి కీలక అప్‌డేట్ వచ్చింది. దేశవ్యాప్తంగా ఉన్న సైనిక్ స్కూల్స్/న్యూ సైనిక్ స్కూల్స్‌లో ప్రవేశాల కోసం ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ విద్యార్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారనే విషయం తెలిసిందే. ఈ క్రమంలో 202526 విద్యా సంవత్సరానికి సంబంధించి 6 మరియు 9 తరగతులకు దేశవ్యాప్తంగా సైనిక్ స్కూళ్లలో ప్రవేశాల కోసం గత నెల(ఏప్రిల్) 5న ఎగ్జామ్ నిర్వహించారు. ఈ తరుణంలో అడ్మిషన్స్ తీసుకోవడానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆన్‌లైన్ ఫలితాలు, స్కోర్ కార్డ్ మరియు కటాఫ్ మార్కులను తాజాగా విడుదల చేసింది. ఫలితాల కోసం




విద్యార్థులు NTA AISSEE అధికారిక వెబ్‌సైట్ https://exams.nta.ac.in/AISSEE ను సందర్శించండి. విద్యార్థులు వెబ్‌సైట్‌లోకి వెళ్లి లాగిన్లై అప్లికేషన్ నెంబర్, పుట్టిన తేదీ ఎంటర్ చేసి స్కోర్ కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. భవిష్యత్తు అవసరాల కోసం విద్యార్థులు స్కోర్ కార్డును ప్రింట్ తీసుకోవాలి. ఇక, అర్హత గల అభ్యర్థులకు త్వరలో కౌన్సిలింగ్ తేదీలను కేంద్రం ప్రకటించనుంది.

# వదులైనా ఫ్యాషనే..!

లూజ్ డ్రెస్ వేసుకోమంటే అమ్మాయిల రియాక్షన్ ఎలా ఉంటుంది? ఎవరిదో అరువు తెచ్చుకుని వేసుకున్నట్టే భావిస్తారు కదూ! ఇది నిన్న మొన్నటి మాట. ఇప్పటి తరాన్ని అడగండి... 'ఓవర్ సైజ్డ్', 'బ్యాగీ' ఫ్యాషన్ అంటూ ఎంచక్కా వేసేసుకుంటారు. జెన్ జీ పఠించే మంత్రమే అది... సౌకర్యానికే వారి తొలి ప్రాధాన్యం. అలాగని ఎలా ఉన్నా వేసుకుంటారు అనుకునేరు. ఆ ఓవర్‌సైజ్‌కే స్టైలిష్‌లుక్ తెచ్చేస్తున్నారు. కాబట్టే, సాదాగా కనిపించే పెద్ద సైజు టీ షర్టులు, షర్టులు ఇదిగో ఇలా ఫ్యాషన్‌లా మారిపోతున్నాయి. అందుకే సినీతారలూ వీటిని అనుసరించేస్తున్నారు. స్కర్ట్, జెగ్గింగ్, జీన్స్... దేనికైనా ఇవి నప్పేస్తున్నాయి. షర్టు ఒకవైపు మడిచినా, టీ షర్టు ముడేసినా, చేతులు కాస్త ముడిచినా... ఏం చేసినా కొత్తగా కనిపించడం, తమదైన స్టైల్ స్టేట్‌మెంట్‌లా కనిపించడం ఖాయం. అందుకే ఆఫీసు, పార్టీ, ప్రయాణం ఎక్కడికైనా బ్యాగీ ఫ్యాషన్‌కే ఓటేస్తున్నారు అమ్మాయిలు. మీరూ అంతేనా? అయితే మీ స్టైల్ స్టేట్‌మెంట్ ఏది మరి?










# అమ్మాయిలూ... ఇలా చేసి చూడండి!

స్త్రీల శరీర నిర్మాణం ఎంతో ప్రత్యేకం. రుతుచక్రం కారణంగా హార్మోన్లలో హెచ్చుతగ్గులు ఉంటుంటాయి. దాంతో మూడ్స్ మారుతుంటాయి. వాటికి సరైన ఆహార నియమాల్ని పాటించకపోతే రకరకాల మానసిక, ప్రత్యుత్పత్తి సమస్యలు ఎదురవుతాయి. కాబట్టి వాటిని పాటించే తీరాలి. అవేమంటే...

**ఆహారం, నిద్ర, వ్యాయామం!**

* తినే ప్రతి భోజనంలో కార్బొహైడ్రేట్లు, ప్రొటీన్లు, కొవ్వులు... అన్నీ ఉండేలా చూసుకోవాలి. ప్రాసెస్డ్ స్నాక్స్‌కి దూరంగా ఉండాలి.
* రసాయనాలతో కూడిన కాస్మెటిక్స్‌నీ ప్లాస్టిక్ వస్తువుల్నీ వాడకపోవడం మేలు. వీటిల్లోని రసాయనాలు సహజ హార్మోన్ల ఉత్పత్తిని అడ్డుకుంటాయి.
* యోగా, వాకింగ్, తేలికపాటి వ్యాయామాల్ని అలవాటు చేసుకుంటే ఒత్తిడిని కలిగించే కార్టిసాల్ శాతం తగ్గుతుంది.
* మెగ్నీషియం, బివిటమిన్లు, ఒమేగా ఫ్యాటీ ఆమ్లాలు, జింక్... వంటివి హార్మోన్లను ప్రభావితం చేస్తాయి. కాబట్టి ఆయా పోషకాలు ఉన్న ఆహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలి.



**పొట్ట జాగ్రత్త**

ఏది మిగిలితే అది తినడం. పొట్ట గురించి అస్సలు పట్టించుకోకపోవడం... మహిళలు చేసే అతి పెద్ద పొరబాటు. అటు మెదడునీ, ఇటు హార్మోన్ల వ్యవస్థనీ అనుసంధానం చేస్తూ ప్రభావితం చేసేది పొట్టనే. తేన్పులు, నిద్ర పట్టకపోవడం, చికాకు, దురద వంటి సమస్యలు తరచూ వస్తున్నాయంటే మీ పొట్ట సరిగా లేదని అర్థం. కాబట్టి తినేవాటిమీద ఓ కన్నేయండి. చక్కెర, అధిక ఉప్పు పదార్థాల్ని దూరం పెట్టండి. ఇడ్లీ, దోశ, పెరుగు, కంజి... వంటి ప్రొబయోటిక్ ఫుడ్స్‌ని ఎక్కువగా తీసుకోండి. ఆహారాన్ని నమిలి తినాలి. పొట్ట ఆరోగ్యంగా ఉంటేనే హార్మోన్ల వ్యవస్థ బాగా పనిచేస్తుంది. ఆనందాన్ని కలిగించే సెరటోనిన్‌లో అధిక శాతం పొట్టలోనే ఉత్పత్తి అవుతుంది. అంటే మీ భావోద్వేగాలు తినే ఆహారం మీదే ఆధారపడి ఉంటాయని అస్సలు మర్చిపోవద్దు.

**జీవగడియారం!**

ఆలస్యంగా నిద్రపోవడం అర్ధరాత్రి తినడం... వంటివన్నీ జీవగడియారాన్ని దెబ్బతీస్తాయి. కాబట్టి నిద్రపోవడానికి కనీసం గంట ముందే స్క్రీన్‌కి దూరంగా ఉండండి. అప్పుడే మెలటోనిన్ ఉత్పత్తి అయి మంచి నిద్ర పడుతుంది. వీలైనంత త్వరగా డిన్నర్ ముగించండి.

**పరీక్షలు**

అలసట, మూడ్ స్వింగ్స్, నీరసం, జుట్టు రాలిపోవడం, నెలసరి సమయానికి రాకపోవడం... వంటివి ఉంటుంటే పోషకలోపం అని గుర్తించాలి. ఇందుకోసం ఐరన్, బి12, విటమిన్‌డి, థైరాయిడ్ పరీక్షల్ని ఏడాదికోసారి చేయించుకుంటే సగం సమస్యలు తగ్గిపోతాయి. ఇలా చేయించుకోవడం మీ పుట్టినరోజుకి మీకు మీరు ఇచ్చుకునే కానుకగా భావించండి. ఇవన్నీ తప్పక పాటిస్తే మీ ఆరోగ్యం మీ చేతిలో ఉన్నట్లే.



# చాక్లెట్ మసాజ్‌తో..!

చర్మం ప్రకాశవంతంగా మెరవాలన్నా, నిర్జీవమైపోయిన చర్మాన్ని తిరిగి పునరుత్తేజితం చేయాలన్నా అది శరీరంలో రక్తప్రసరణ సరిగ్గా జరగడం వల్లనే సాధ్యమవుతుంది. అందుకు చాక్లెట్ మసాజ్ చక్కగా తోడ్పడుతుంది. స్పా ట్రీట్‌మెంట్లలో భాగంగా చేసే ఈ మసాజ్‌లో డార్క్ చాక్లెట్‌తో పాటు ఏదో ఒక అత్యవసర నూనెని కూడా కలుపుతారు. ఈ మిశ్రమంతో శరీరమంతా మర్దన చేయడం ద్వారా శరీరంలోని అవయవాలన్నింటికీ రక్తప్రసరణ సరిగ్గా జరుగుతుంది. తద్వారా చర్మం ప్రకాశవంతంగా మారుతుంది. అంతేకాదు.. చాక్లెట్‌లోని కొకోవా శరీరంలో ఎండార్ఫిన్లు విడుదల చేస్తుంది. అవి చర్మం కింద దాగున్న కొవ్వుల్ని కరిగించడంలో సహకరిస్తాయి. ప్రత్యేకించి పొడిబారిపోయి నిర్జీవమైన శరీరాన్ని తిరిగి పునరుత్తేజితం చేయడానికి, కండరాల నొప్పుల్ని తగ్గించడానికి కూడా ఈ మసాజ్ చక్కగా ఉపయోగపడుతుంది అంటున్నారు నిపుణులు. అలాగే ఇలా మసాజ్ చేసే క్రమంలో మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందట.

**మలినాల్ని తొలగించడానికి..**

వాతావరణంలోని దుమ్ము, ధూళి చర్మపు రంధ్రాల్లో చేరిపోయి మొటిమలు, మచ్చలు వంటివి ఏర్పడుతుంటాయి. అత్యవసర నూనెలతో మసాజ్ చేయించుకోవడం వల్ల అవి తొలిగే అవకాశం ఉంటుంది. ఇలా చేయడం వల్ల చర్మపు రంధ్రాల్లో ఇరుక్కుపోయిన దుమ్ము, ధూళి అవశేషాలు మెత్తబడి త్వరగా వదిలిపోయే అవకాశం ఉంటుంది. అంతేకాదు.. ఇలా చేయడం వల్ల కండరాల నొప్పుల నుంచి కూడా ఉపశమనం లభించే అవకాశం ఉంటుంది. మర్దన చేసే క్రమంలో మనసుకూ హాయిగా ఉంటుంది అంటున్నారు నిపుణులు.



# పవన్ అభిమానులకు డబుల్ స్వీట్

### జూన్‌లో ఉస్తాద్ భగత్ సింగ్ షూటింగ్




**టాకీస్:** పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులకు శుభవార్త! ఆయన నటిస్తున్న భారీ చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్' షూటింగ్ జూన్ నెల నుంచి జోరందుకోనుంది. గతంలో సూపర్ హిట్ చిత్రం 'గబ్బర్ సింగ్' కాంబోలో దర్శకుడు హరీష్ శంకర్‌తో పవన్ కళ్యాణ్ మరోసారి జతకట్టడంతో ఈ సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఈ చిత్రం పూర్తి స్థాయి మాస్ ఎంటర్‌టైనర్‌గా రూపొందనుందని సమాచారం, ఇది అభిమానుల ఉత్సాహాన్ని మరింత పెంచుతోంది. పవన్ కళ్యాణ్ ప్రస్తుతం రాజకీయ రంగంలో ఒక బలమైన ఇమేజ్‌ను సొంతం చేసుకున్నారు. ఆయన జనసేన పార్టీ అధ్యక్షుడిగా, డిప్యూటీ సీఎంగా ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ నేపథ్యంలో, 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం ఆయన రాజకీయ ఇమేజ్‌కు ఎలాంటి భంగం కలిగించకుండా, అభిమానుల అంచనాలను అందుకునేలా రూపొందించే బాధ్యత దర్శకుడు హరీష్ శంకర్‌పై ఉంది. హరీష్ శంకర్, పవన్ కళ్యాణ్‌లతో గతంలో 'గబ్బర్ సింగ్' వంటి బ్లాక్‌బస్టర్ ఇచ్చిన నేపథ్యంలో, ఈ కాంబో మరోసారి మ్యాజిక్ సృష్టిస్తుందని అభిమానులు ఆశిస్తున్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా సినిమా టీం ఒక స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ పోస్టర్‌లో పవన్ కళ్యాణ్ ఒక వ్యక్తితో చేయి కలుపుతూ కనిపిస్తుండగా, ఆయన మెడలో ఆంజనేయ స్వామి లాకెట్ హైలైట్‌గా నిలిచింది. ఈ పోస్టర్ అభిమానుల్లో కొత్త ఉత్తేజాన్ని నింపింది. ఆంజనేయ స్వామి లాకెట్‌తో పవన్ కళ్యాణ్ లుక్, సినిమాలో ఆయన పాత్ర శక్తివంతంగా ఉంటుందని సూచనగా అనిపిస్తోంది.

పవన్ కళ్యాణ్ సినిమా అంటేనే అభిమానుల్లో ఒక పండుగ వాతావరణం నెలకొంటుంది. 'ఉస్తాద్ భగత్ సింగ్' పోస్టర్‌తో ఆ ఉత్సాహం ఇప్పటికే మొదలైంది. సోషల్ మీడియాలో ఈ పోస్టర్ వైరల్‌గా మారింది, అభిమానులు తమ ఆనందాన్ని హ్యాష్‌ట్యాగ్‌లతో పంచుకుంటున్నారు. జూన్‌లో షూటింగ్ ప్రారంభం కానుండటంతో, సినిమా గురించి మరిన్ని అప్‌డేట్స్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది.

# రుక్మిణి వాకిట ఆఫర్ల క్యూ..




**స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్స్‌లు అందుకుంటున్న సొగసరి**

టాకీస్: రుక్మిణి వసంత్ ఈ ముద్దుగుమ్మ పేరు ఈ మధ్య టాలీవుడ్ లో గట్టిగానే వినిపిస్తుంది. ప్రధానంగా ఈ అమ్మడు కన్నడ చలనచిత్ర పరిశ్రమలో చేస్తుంది. ఇప్పుడు తమిళం, తెలుగు సినిమాలలో కూడా అడుగుపెట్టింది. రుక్మిణి వసంత్ తన నటనా జీవితాన్నివెండితెరతో ప్రారంభించింది . శిక్షణ పొందిన తర్వాత చలనచిత్రాల్లోకి అడుగుపెట్టింది. ఆమె కన్నడ సినిమాల్లో నటించి ఆకట్టుకుంది. ఇప్పుడు తెలుగులో ఆఫర్స్ అందుకుంటుంది ఈ చిన్నది. బిర్బల్ ట్రిలాజీ కేస్ 1: ఫైండింగ్ వజ్రముని (2019) ఈ ముద్దుగుమ్మ తొలి కన్నడ చిత్రం, ఇందులో జాన్వి పాత్రలో నటించి గుర్తింపు పొందింది అలాగే సప్త సాగరాలు దాటి సినిమాలో నటించింది. ఈ రొమాంటిక్ డ్రామాలో ప్రియా పాత్రలో నటించి విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఈ చిత్రం ఆమెకు ఫిల్మ్‌ఫేర్ క్రిటిక్స్ అవార్డ్ ఫర్ బెస్ట్ యాక్ట్రెస్ (కన్నడ)ను తెచ్చిపెట్టింది. ఆతర్వాత కన్నడలో బానదారియల్లి, భైరతి రణగల్, బఘీరా వంటి సినిమాల్లో నటించి ఆకట్టుకుంది. ప్రస్తుతం విజయ్ సేతుపతితో కలిసి తమిళ చిత్రంలో నటిస్తోంది. ఏస్ అనే టైటిల్ తో తెరకెక్కుతున్న ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకురానుంది. ఇక విజయ్ దేవరకొండ హీరోగా నటిస్తున్న సినిమాలోనూ ఈ చిన్నది ఛాన్స్ అందుకుందని తెలుస్తుంది. అలాగే శివకార్తికేయన్ తోనూ ఓ సినిమా చేస్తుంది. ఎన్టీఆర్ డ్రాగన్ లో, నవీన్ పోలిశెట్టి మణిరత్నం సినిమాలోనూ ఛాన్స్ అందుకుందని టాక్.




# కేన్స్‌లో అమ్మ జ్ఞాపకాలు పలకరించాయ్: జాన్వీ



టాకీస్: ఫ్రాన్స్ వేదికగా కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ అట్టహాసంగా జరుగుతున్న విషయం తెలిసిందే. మే 13న ప్రారంభమైన ఈ ఈవెంట్ లో ఐశ్వర్య రాయ్, ఊర్వశి రౌతెలా, దిశా మదన్ తదితర భారతీయ ముద్దుగుమ్మలు తళుక్కుమన్నారు. రెడ్ కార్పెట్ పై నడిచి కెమెరాలకు పోజులిచ్చారు. ఈసారి తాజాగా బాలీవుడ్ అందాల తార జాన్వీ కపూర్ కూడా మొదటి సారిగా కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు హాజరైంది. ఈ సందదర్భంగా లేత గులాబీ పొడవాటి గౌన్‌ను ధరించిన ఆమె, రెడ్ కార్పెట్‌పై హొళయలొలికించింది. తన స్టైలిష్ అండ్ ట్రెడిషనల్ లుక్ తో తన తల్లి శ్రీదేవిని గుర్తుచేసింది. అయితే కేన్స్ లో అడుగు పెట్టడం గురించి తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు తల్లిని గుర్తు చేసుకుని ఎమోషనల్ అయింది.. జాన్వీ మాట్లాడుతూ.. 'హాలీడే ఎంజాయ్ చేయడానికి అమ్మ తరచూ మిమ్మల్ని ఇక్కడికి తీసుకువస్తుండేది. అమ్మకు కేన్స్ అంటే ఎంతో ఇష్టం. నాకు గుర్తున్నంతవరకు వరుసగా నాలుగు సంవత్సరాలపాటు వేసవి సెలవులకు ఇక్కడికే వచ్చాం. ఈరోజు నేను కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ లో తొలిసారి పాల్గొనడం నా కుటుంయానికి ఎంతో ప్రత్యేకమైన విషయం. నటిగా అమ్మ ఎన్నో అవార్డులు, రివార్డులు సొంతం చేసుకుంది. ఆమెకు సంబంధించిన ప్రతి కార్యక్రమానికి నన్ను తీసుకువెళ్ళింది. ఆమె విజయాలను కుటుంబమంతా సెలబ్రేట్ చేసుకునే వాళ్లం. ఆ రోజులు మాకెప్పటికీ గుర్తుంటాయి. అలాంటిది ఈరోజు మేమంతా మళ్ళీ కేన్స్ లోకి అడుగు పెట్టాం.. నాతోపాటు నాన్న, చెల్లి కూడా వచ్చారు. అమ్మ లేకుండా ఇక్కడికి రావడం నాకెంతో బాధగా ఉంది. ఆమెను నేనెంతో మిస్ అవుతున్నాను' అని జాన్వీ కపూర్ తెలిపింది.

# రూరల్ బ్యాక్ గ్రౌండ్ నేపథ్యంలో శరవేగంగా రామ్‌చరణ్ పెద్ది షూటింగ్

**టాకీస్:** గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, ఉప్పెన ఫేమ్ దర్శకుడు బుచ్చిబాబు సానా డైరెక్షన్‌లో రూపొందుతున్న భారీ చిత్రం 'పెద్ది' సినిమా షూటింగ్ జోరందుకుంది. ఈ సినిమాలో బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో వెంకట సతీష్ కిలారు వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పాన్-ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. 'పెద్ది' సినిమా కోసం హైదరాబాద్ శివారులోని శంకర్ పల్లిలో ఒక భారీ గ్రామీణ సెట్‌ను నిర్మించారు. ఈ సెట్‌లో ప్రస్తుతం కీలక షెడ్యూల్ షూటింగ్ జరుగుతోంది. ఈ షెడ్యూల్‌లో ఒక హై-ఆక్టేన్ యాక్షన్ సీన్‌తో పాటు కొంత టాకీ భాగం చిత్రీకరణ జరగనుందని సమాచారం. ఈ సెట్‌లో గ్రామీణ వాతావరణాన్ని అత్యంత సహజంగా రీక్రియేట్ చేసినట్లు తెలుస్తోంది, ఇది సినిమాకు ఒక ప్రత్యేకమైన ఆకర్షణను జోడిస్తుందని మేకర్స్ నమ్ముతున్నారు. తాజాగా, సినిమా టీం సెట్స్ నుంచి కొన్ని ఆసక్తికరమైన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ చిత్రాల్లో రామ్ చరణ్‌తో పాటు దర్శకుడు బుచ్చిబాబు సానా, బాలీవుడ్ నటుడు దివ్యేందు శర్మ (మున్నాభాయ్ ఫేమ్) కలిసి కనిపించారు. దివ్యేందు శర్మ ఈ సినిమాతో తెలుగు సినిమాలోకి అడుగుపెడుతున్నారు, ఇది ఆయనకు తొలి తెలుగు చిత్రం కావడం గమనార్హం. 'పెద్ది' సినిమాలో రామ్ చరణ్, జాన్వీ కపూర్‌తో పాటు కన్నడ సూపర్‌స్టార్ శివరాజ్‌కుమార్, జగపతి బాబు వంటి ప్రముఖ నటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తున్నారు, ఇది సినిమాకు మరో పెద్ద ఆకర్షణగా నిలుస్తోంది. సినిమాటోగ్రఫీని ఆర్. రత్నవేలు, ఎడిటింగ్‌ను నవీన్ నూలి, ప్రొడక్షన్ డిజైన్‌ను అవినాశ్ కొల్లా నిర్వహిస్తున్నారు. 'పెద్ది' ఒక రస్టిక్ స్పోర్ట్స్



డ్రామాగా తెరకెక్కుతోంది. ఈ సినిమా 1980ల నాటి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ నేపథ్యంలో సాగుతూ, క్రీడల ద్వారా సమాజాన్ని ఏకం చేసే ఒక యువకుడి కథను చెబుతుందని తెలుస్తోంది. రామ్ చరణ్ ఈ చిత్రంలో క్రికెటర్‌గా కనిపించనున్నారు, ఆయన రగ్గడ్ లుక్ ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమా కోసం రామ్ చరణ్ ఆస్ట్రేలియాలో ప్రత్యేక శిక్షణ కూడా తీసుకున్నట్లు సమాచారం.

# థియేటర్‌లో ఫ్లాప్.. ఓటీటీలో మాత్రం అదరగొట్టేసిందిగా..!



**టాకీస్:** యూత్ స్టార్ నితిన్ , గ్లామరస్ బ్యూటీ శ్రీలీల జంటగా నటించిన చిత్రం రాబిన్ హుడ్ కొద్ది రోజుల క్రితం థియేటర్స్‌లో విడుదలై డిజాస్టర్ టాక్ సంపాదించుకుంది. ఈ సినిమాలో ఆ స్ట్రేలియా క్రికెటర్ డేవిడ్ వార్నర్ కూడా నటించడంతో రిలీజ్ ముందు రోజు నుండే సినిమాపై బజ్ ఏర్పడింది. ఇక ఈ సినిమాకి ఛలో, భీష్మ సినిమాలతో మంచి పేరు తెచ్చుకున్న వెంకీ కుడుమల దర్శకత్వం వహించడంతో మూవీ హిట్ అని అందరు అనుకున్నారు. ఇందులో క్రేజీ హీరోయిన్ కేతిక శర్మ ఓ స్పెషల్ సాంగ్ లో కనిపించడం, అది కాస్తా వివాదాస్పదం కావడం..ఇలా రిలీజ్ కు ముందే రాబిన్ హుడ్ సినిమా వార్తలలో నిలిచింది.

మార్చి 28న ఉగాది కానుకగా ఈ చిత్రాన్ని థియేటర్స్‌లో విడుదల చేశారు. భీష్మ రేంజ్ లో ఈ చిత్రం విజయం అందుకోలేకపోయింది కానీ మోస్తరు ఎంటర్టైన్మెంట్ ని మాత్రం అందించింది. ఇటీవల ఈ చిత్రం ఓటిటిలో స్ట్రీమింగ్ కి వచ్చేసింది.ఈ చిత్రం ఓటిటి హక్కులు జీ5 సంస్థ కొనుగోలు చేయగా, మే 10 నుండి ప్రముఖ ఓటీటీ 'జీ5'లో సినిమా స్ట్రీమింగ్ అవుతోంది. అదే రోజున 'జీ తెలుగు' ఛానల్‌లోనూ ప్రీమియర్ అయ్యింది. అయితే థియేటర్‌లో మూవీకి అంత రెస్పాన్స్ రాకపోయిన ఓటీటీలో మాత్రం అదరగొడుతుంది. ఓటీటీలో రిలీజ్ అయినప్పటి నుంచీ 'రాబిన్ హుడ్' మూవీ రికార్డులు క్రియేట్ చేస్తూనే ఉంది.

# నేడు విడుదలవనున్న విజయ్ సేతుపతి ఏస్




**టాకీస్:** తమిళ స్టార్ విజయ్ సేతుపతి నటించిన తాజా చిత్రం 'ఏస్'. దర్శక, నిర్మాత అరుముగ కుమార్ ఈ మూవీని 7 ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్ పై తెరకెక్కించారు. విజయ్‌కి జోడిగా రుక్మిణి వసంత్ నటించనుంది. మే 23న రిలీజ్ చేయబోతున్న ఈ సినిమాను, శ్రీ పద్మిణి సినిమాస్ బ్యానర్ మీద, బి. శివ ప్రసాద్ తెలుగులో విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో చిత్రయూనిట్ సందడి చేసింది. ఈ ఈవెంట్‌లో.. భాగంగా విజయ్ సేతుపతి మాట్లాడుతూ .. 'అరుముగ కుమార్ నాకు చాలా ఏళ్ల నుంచి తెలుసు. నాకు సినిమాలో మొదటి ఛాన్స్ ఇచ్చింది కూడా ఆయనే. మళ్లీ ఇప్పుడు ఆయనతో పని చేస్తుండడం ఆనందంగా ఉంది. ఇందులో యాక్షన్, రొమాన్స్ అన్ని అంశాలు ఉంటాయి. ఈ చిత్రంలో పని చేసిన ప్రతి ఒక్కరికీ థాంక్స్. తెలుగు డబ్బింగ్ చాలా బాగుంది. బి. శివ ప్రసాద్ మల్టీ టాలెంటెడ్. ఆయనకు ఆల్ ది బెస్ట్. మే 23న మా సినిమా అందరూ చూసి సక్సెస్ చేయండి' అని అన్నారు. అలాగే శ్రీ పద్మిణి సినిమాస్ అధినేత దర్శక, నిర్మాత బి. శివ ప్రసాద్ మాట్లాడుతూ .. ' 'ఏస్' సినిమా ఆల్రెడీ బ్లాక్ బస్టర్ హిట్ అయినట్లు కనిపిస్తోంది. అందరి మొహాల్లో సంతోషం ఉంది. ఈ కథ, క్యారెక్టర్స్ అన్నీ అద్భుతంగా ఉండబోతున్నాయి. విజయ్ సేతుపతి గారు మళ్లీ అందరినీ ఆకట్టుకోబోతున్నారు. ఆయన చాలా మంచి వ్యక్తి. అన్నీ సెట్ అయితే 'రొమాంటిక్ డాన్' అనే సినిమాను ఆయనతో త్వరలోనే ప్రకటిస్తాను. 'ఏస్' సినిమాగానూ అందరికీ ముందుగా కంగ్రాట్స్' అని తెలిపారు. దివ్యా పిళ్లై మాట్లాడుతూ ..' 'ఏస్' చిత్రంలో నటించడం నాకు ఎంతో ఆనందంగా ఉంది. నాకు ఈ అవకాశం ఇచ్చిన దర్శకుడికి థాంక్స్. విజయ్ సేతుపతి గారితో నటించడం సంతోషంగా ఉంది. మా సినిమా అందరూ చూడాలి' అని అన్నారు.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.